THE ANDHRA PATRIKA, MADRAS.

సకలార్థ సహకార సంఘములు
నిర్మాణము, నిర్వహణము ఎట్లు?
రచయిత: శ్రీ నరసింహదేవర సత్యనారాయణ
వెల రు/- హూపాయలు!
కలియువారు ఆలమూరు కోఆపరేటివు రూరలుబ్యాంకు,
ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా

ఆంధ్రపత్రిక

అమృతాంజన్ లిమిటెడ్
ఇందుమూలమున తెలియపరచునదేమనగా, పై కంపెనీ వది హేవన పాధారణ సర్వసభ్య సమావేశము మద్రాసు పైలాపూరు లజ్‌లో "త్రివాగ్" నందు 4-9-51 మంగళవారం ఉ 8-30 గం లకు జరుగును కంపెనీ డైరెక్టరు పుస్తకములు 20-8-51నుండి 4-9-51 వరకు రెండురోజులు సహా మూసియుండబడును
(బోర్డువారి ఆజ్ఞపై)
For కే నాగేశ్వరరావు అండ్ కో.,
ఎం రామచంద్రరావు,
మేనేజింగు పార్టనర్. మేనేజింగ్ ఏజంట్లు.

Regd. No M, 1118 సంపుటం 38. సంచిక 127 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 7-8-1951 వెల 1 అణా, హాళీ 0-1-2.

'దేశవ్యాప్తఎన్నికలజయప్రదనిర్వహణకుఅందరూ తోడ్పడాలి'



కాశ్మీరు సమస్యపై తమ వివాదాలు తీర్చుకొనే విషయంలో పాకిస్తాన్, భారతదేశాలు నిగ్రహం చూపించవలసి వుంటుందని అమెరికా, బ్రిటన్లు విజ్ఞప్తి చేశాయని (సేవల్ హెరాల్డు)

కాశ్మీర్ సమస్యపట్ల భారత ప్రభుత్వ వైఖరి

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6: కాశ్మీర్ యుద్ధవిరమణ పరిమితులను పాకిస్తాన్ అతిక్రమించినా, కాశ్మీర్‌మీద దండయాత్రకు దిగినా, అది భారతదేశం మీద యుద్ధానికి దిగినట్లే భావించబడుతుందని నెహ్రూ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో నెహ్రూ తాను లియాకతాలీఖాన్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల వైఖరిని, నిన్న మళ్లీ వ్రాసిన ప్రత్యుత్తరాన్ని గూర్చి వివరించినట్లు గూడా తెలుస్తున్నది.

ఇక పోతే, భారతసైన్య విన్యాసాలు పూర్తిగా దేశరక్షణ దృష్టితో నే జరిగాయని, పాకిస్తాన్‌లో పాగుతున్న మతోన్మాద యుద్ధ ప్రచారాన్ని జరుగుతున్న యుద్ధ ప్రయత్నాలను మాచే ఇట్లా చేయవలసి వచ్చిందని ప్రధాని పార్టీకి విశదీకరించారు.

రేపు ప్రారంభం అయ్యే పార్లమెంటు సమావేశం అల్లోటకు మొదటి వారాంతంలోగా పొడిగింపబడవచ్చునని నెహ్రూ తన సమావేశంలో సూచిస్తూ, ముఖ్యమైన కార్యక్రమాన్నంతా పరిశీలించడం ఈ సమావేశంలో పూర్తి చేయబడితే, రాజ్యాంగంలో విధించిన విషయాలను పాటించడానికి మరోసారి సమావేశం కావచ్చునని గూడా చెప్పారు. ఒక పార్లమెంటు సమావేశానికి మరో సమావేశానికి 6 నెలల వ్యవధికన్నా ఎక్కువ వ్యవధి వుండరాదని రాజ్యాంగం సూచిస్తున్నది.

భారత విద్యామంత్రి మౌలానా ఆజాద్ ఈ సమావేశంలో ఐరోపా లోను, మధ్యప్రాచ్యంలోను తన పర్యటన విశేషాలనుగూర్చి వివరించారు ఆ దేశాలలో ఇండియా ప్రతిష్ఠ ఉత్తాలంగా వున్నదని ఆయన అన్నారు.

పార్టీ తిరిగి శుక్రవారంనాడు సమావేశం కావచ్చు పనుకుంటున్నారు అప్పుడు రాష్ట్రపతి ఉపన్యాసాన్ని గూర్చి సమాలోచనలు జరుగుతాయి

కరాచీకి డా॥ గ్రహాం ఆగమనం

కరాచీ, ఆగస్టు 6: కాశ్మీర్ మధ్యవర్తి డా॥ గ్రహాం కాశ్మీర్ నుంచి ఇవ్వాళ ఇచ్చటకు వచ్చారు

ఆయన విమానాశ్రయంలో పత్రికా విలేఖరులను కలుసుకోకుండా తన విడిదికి పరాసరి వెళ్లిపోయారు.

భారత పర్యటనలో అడుగు పెట్టిన తర్వాత కరాచీకి ఈయన పోవడం ఇది మూడోసారి. ఇదివరకు రెండు సార్లు పాక్ ప్రధానిని, విదేశాంగ మంత్రిని ఆయన కలుసుకున్నారు ఇప్పుడు ఇంకా ఏమీ నిర్ణయం కాలేదు.

పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాల మంత్రి నవాబ్ గుర్మానీ, సంయుక్త కార్యదర్శి ఆయూబ్‌లు రావల్‌పిండి నుంచి రేపు ఇచ్చటకు వస్తారు

పశ్చిమ పాకిస్తాన్‌లో బ్లాక్‌అవుట్ శిక్షణలు

కరాచీ, ఆగస్టు 6: పశ్చిమ పాకిస్తాన్‌లో బహు ప్రదేశాలలో జరిగిన వైమానిక బ్లాక్‌అవుట్ తిరిగీకులు ఒక అరగంట కాలంపాటు కరాచీలోగూడా నేడు జరిగాయి

(2-వ పేజీచూడుడు)

'కేసాంగ్ తటస్థానికి ఇకభంగమేర్పడదు'

రిడ్జివే ప్రకటనపై కమ్యూనిస్టుల హామీ

టోకియో, ఆగస్టు 6 కేసాంగు ప్రాంతంలో సాయుధ కమ్యూనిస్టు సైనికులు ఉండడం యాదృచ్ఛికమని చెబుతూ, ఇకముందు కేసాంగు ప్రాంతపు తాటస్థ్యాన్ని భగ్నపరిచే సంఘటనలు జరుగవని పెకింగు రేడియో నేటి ఉదయం హామీ ఇచ్చినది.

శనివారంనాడు కేసాంగు ప్రాంతంలో సాయుధ కమ్యూనిస్టు సైనికులు ఉండడానికి కమ్యూనిస్టులు తెగిన సంజాయిషీ చెప్పే పర్యంతం కొరియా యుద్ధ విరమణ సంభాషణలలో సమితి ప్రతినిధులు పాల్గొనవలని జనరల్ రిడ్జివే నిన్న ప్రకటించారు సమితి సర్వసైన్యాధిపతి ఆక్షేపణను అంగీకరిస్తూ, ఇకముందు అట్టి సంఘటనలకు జరుగనని కమ్యూనిస్టులు హామీఇచ్చారు అందువల్ల కేసాంగులో సంభాషణలు తిరిగి ప్రారంభం కావడానికి ఇక ఎట్టి ఆటంకమూ లేదు.

పెకింగురేడియో జనరల్ రిడ్జివే పేరిట ప్రకటించిన సందేశంలో ఇంకా ఇలా ఉన్నది "కేసాంగు ప్రాంతంమీదుగా సాయుధ కమ్యూనిస్టు సైనికులు వెళ్ళడం యాదృచ్ఛికంగా జరిగినది అట్టి సంఘటనలు ఇకముందు జరుగకుండా చూడవలసినదని కమ్యూనిస్టు సైన్యాధిపతులు ఉత్తరువు చేశారు ఈ సందేశం చేరిన వెంటనే మీ ప్రతినిధులను కేసాంగుకుపంపుతారనిఆశిస్తున్నాము కేసాంగులో అడ్మిరల్ జాయ్‌కి కనపడిన సాయుధ సైనికులు రక్షకదళాలకు చెందినవారు వారు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లుతున్నారు"

కేసాంగులో సమావేశం జరుగుతున్న ప్రదేశానికి సమీపంగా ఆ సైనికులు కనపడిన వెంటనే దానికి సంజాయిషీ చెప్పమని కమ్యూనిస్టు ప్రతినిధులను అడ్మిరల్ కోరారు.

కేసాంగు ప్రాంతం రక్షణకు సంబంధించిన వ్యవహారాలపై ఆ సమావేశంలో చర్చలు జరిగినవనిహామీ కాకుండా పెకింగు రేడియో వెల్లడిచేసినది. జనరల్ రిడ్జివే ఆక్షేపణకు కమ్యూనిస్టు సైన్యాధిపతులు వద్దనుంచి అధికారరీత్యా సమాధానం చేరలేదని సమితి ప్రతినిధిఒకరు చెప్పారు పెకింగు రేడియో ప్రకటనను అధికారరీత్యా పరిగణించడానికి వీలు లేదని ఆయన అన్నారు

తాను ప్రకటించిన సందేశంకమ్యూనిస్టు సైన్యాధిపతులు కిమ్‌ఇల్ సుంగ్, పెంగ్ తేహువాయిలు రిడ్జివేకు పంపినదని పెకింగు రేడియో పునరుద్ఘాటించినది

ముక్దాకాకు ఉత్తరంగాను, యోన్ చాకాకు వాయవ్యంగాను సమితిబలాలు కమ్యూనిస్టు సైన్యాలతో పోరాడుతున్నట్లు అష్టమసైన్యం నిన్న ప్రకటించినది. కేంద్రరంగంలో కేసాంగు ప్రాంతంలో సమీకరింపబడిన కమ్యూనిస్టు సైన్యాలపై సమితిబలాలు దాడి జరుపుతున్నవి

(2-వ పేజీ చూడుడు)

పారిస్ కమ్యూనిస్ట్ గ్రంథాలయాలలో బాంబుల ప్రేలుడు

పారిస్, ఆగస్టు 6: గతరాత్రి ఇక్కడ నాలుగు కమ్యూనిస్టు గ్రంథ భాండాగారాలలో బాంబుల ప్రేలడంవల్ల ఆస్తికి విశేషంగా నష్టం సంభవించింది ఇవే ప్లానికి బాంబులని పోలీసులుఅంటున్నారు ఎవ్వరికీ గాయాలు తగల్లేదు చుట్టుప్రక్కల అనేక ఇండ్ల తలుపులు, కిటికీలు ద్రద్దలైనవి ప్రాన్స్-యు ఎస్ ఎస్. ఆర్ అసోసియేషను గ్రంథభాండాగారంలో ప్రేలుడు జరిగిన తరువాత మంటలు లేచినవి ఈ మంటలను శీఘ్రంగా ఆర్పివేశారు. ఒక నల్లని కారులో ఇద్దరో వచ్చి ఈ గ్రంథ భాండాగారం ఎదుట ఆగి బాంబులు విసిరి వెళ్లిపోయినట్లు ప్రత్యక్షంగా చూచినవాళ్లు చెప్పారు

బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు స్టోక్స్‌తో మొసాదిక్ తొలిగోష్ఠి

నూనెసమస్యపై టెహరాన్‌లో చర్చలు

టెహరాన్, ఆగస్టు 6: బ్రిటిషు ప్రతినిధి వర్గంతో సంప్రదింపులు జరపవలసిన ప్రధాని మొసాదిక్ చేసుకున్న నిర్ణయాన్ని మజ్లిస్ నేడు ఆమోదించింది తీవ్రజాతీయవాదులు కొందరు ప్రాతికూల్యతను కనబరచినప్పటికీ, సంప్రదింపుల ఫలితం తేలే వరకూ ఓపికపట్టవలసిందని ఆయనచేసిన విజ్ఞప్తికి పార్లమెంటుఅంగీకరించింది

మొసాదిక్ నేడు బ్రిటిషు ప్రతినిధి వర్గనాయకుడు స్టోక్స్‌ను మొదటిసారిగా కలుసుకుని అరగంట సేపు సంభాషించారు,

పర్షియా ప్రతినిధివర్గానికి ఆర్థిక మంత్రివర్తే వాయకత్వం వహిస్తారు జాన్‌లో విఫలమైన సంప్రదింపులు కూడా ఈయన ఆధ్వర్యాన్నే జరిగినవి

నూనె జాతీయకరణం బోర్డు నాయకుడు హుసేన్‌మక్కీని అబదాన్‌నుంచి టెహరాన్ పిలిపించకపోతే పరిస్థితులు చక్కబడవని అక్కడి బ్రిటిషు కౌన్సుల్ జనరల్ నేడు ప్రకటించారు

బ్రిటిషు ప్రతినిధివర్గ నాయకుడు స్టోక్స్ నేడొక ప్రకటన చేస్తూ తాను అబదాన్ వెళ్ళేటప్పుడు ట్రూమన్ ప్రతినిధి హారిమన్‌కూడా తనతో ఉంటారని తెలియజేశారు. స్టోక్స్ నేడు ప్రధాని మొసాదిక్‌తో సంభాషించటమే కాకపర్షియన్ రాజుతో విందారగించారు ఉభయ ప్రతినిధులు మంగళవారంనాడు సంప్రదింపులు ప్రారంభిస్తారనిభావించబడుతున్నది.

37 అమెరికన్ జెట్ యుద్ధ విమానాలు

అట్లాంటిక్ ఒప్పందరాజ్యాలకు సప్లయి

గ్లాస్గో, ఆగస్టు 6: అట్లాంటిక్ కూటమిలో చేరివున్న దేశాలకు పంపడానికిగాను యిక్కడ నేడు ఒక అమెరికన్ విమాన వాహన నౌకనుండి 37 అమెరికన్ జెట్ ఫైటర్ విమానాలను దించారు ఈ విమానాలలో 14 బెల్జియమకు, 5 నార్వేకు, 5 డెన్మార్కుకు, తక్కినవి హాలెండు వగైరాలకు. రక్షణసమయంలో పరస్పరము సహకరించే కార్యక్రమాన్ని అనుసరించి బెల్జియము విమానదళానికి, డచ్చి విమానదళానికి యిదివరకే జెట్ ఫైటర్లు పంపారు. నార్వే, డెన్మార్కులకు జెట్ ఫైటర్ విమానాలు పంపడం ఇదే మొదలు.

సిక్కింకు ట్రంకుటెలిఫోన్

కాలింపాంగ్, ఆగస్టు 6 సిక్కింకు ఇండియాకు మధ్య ట్రంకుటెలిఫోను సౌకర్యాలు త్వరలోనే ఏర్పాటు కానున్నట్లు తెలుస్తున్నది.

పార్లమెంట్ సమావేశ ఉపక్రమణ: అధ్యక్షునిఉద్బోధ

'గత్యంతరం లేకపోతేనే పాకిస్థాన్‌తో సంఘర్షణ

అభ్యుదయప్రణాళిక ఆచరణ పరిశీలనకుప్రత్యేకసంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 6: పార్లమెంటు చతుర్థ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఇండియా పాకిస్తాన్‌లమధ్య ప్రస్తుతం ఏర్పడిన విషమ పరిస్థితి సర్దుబాటై పోతుందనీ, ఈ రెండు దేశాలకు సంబంధించివున్న అన్నిసమస్యలనుగురించి సమాలోచించుకోడానికి అనువైన వాతావరణం ఏర్పడగలదనీ తాను హృదయపూర్వకంగా ఆశిస్తున్నట్లు భారత అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం ఉపన్యసించారు ఇండియా పాకిస్తాన్ల మధ్య సహకార సద్భావ పూర్వకమైన సంబంధాలను పెంపొందించడమే భారతప్రభుత్వ లక్ష్యమని కూడా ఉగ్గడించారు.

దేశవ్యాప్తంగా జరుగబోతున్న ఎన్నికలను సక్రమమైన కట్టుబాటులో నిర్వహించడానికి ప్రజలు సహకరించి ఉన్నతశాసనాలు, విశాల దృక్పథం కార్యదక్షత నున్నవారిని అభ్యర్థులుగా ఎన్నుకోవలసి ఉద్బోధించాడు జాతీయ అభివృద్ధి మండలి ఏర్పరుతుందనీ, అందులో ప్రధాని నెహ్రూ రాష్ట్రముఖ్యమంత్రులూ సభ్యులుగావుంటారనీ, అభ్యుదయ ప్రణాళిక ఆచరణను పరిశీలిస్తుంటారనీ చెప్పారు.

పాకిస్తాన్‌లో ఇండియా మీద యుద్ధాన్ని పాగిచాలన్న ప్రచారాలు ఎక్కువై, దేశభద్రతకు ఉపద్రవం వాటిల్లవచ్చునని రాష్ట్రప్రభుత్వం సైన్యాలను రక్షణ స్థానరాలలో నిన్న నియమించింది. రాష్ట్రప్రభుత్వం అవలంబించిన ఈ చర్యలన్నీ శాంతి సంరక్షణార్థమేగాని, మరొకందుకు కాదు. యుద్ధాన్ని నివారించడమే రాష్ట్రప్రభుత్వ ఉద్దేశ్యం దాన్ని అట్లా పరిహరించాలని మేము కృతనిశ్చయులమై వున్నాము. ఒకరుకవచ్చి మీమీద పడితేనేగాని, మేము యుద్ధానికి పూనుకోము అని రాష్ట్రపతి ఈ సందర్భంలో స్పష్టీకరించారు

ప్రభుత్వంవారు దేశ ఆర్థికాభివృద్ధిని లేప లేపకు పరిశీలిస్తూ పురోగమిస్తున్నా, అన్ని ముఖ్యరంగాల్లోనూ, ఆర్థికవిధానాలను సమన్వయంగా అనుసరించేందుకు వీలైన ఏర్పాట్లు చేసుకోగలందులకున్నూ, జాతీయ పురోభివృద్ధి సంఘాన్ని (నేషనల్ డెవలప్‌మెంటు బోర్డు) నెలకొల్పనున్నట్లు గూడా ఆయన యీ సందర్భంలో వెల్లడి చేశారు.

హిందూకోడు బిల్లును పార్లమెంటు ఈ సమావేశంలో ఆమోదించగలదని ప్రభుత్వం భావిస్తున్నట్లు గూడా ఆయన యీ ఉపన్యాసంలో వెల్లడి చేశారు.

రాష్ట్రపతి, డిప్యూటీ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారు, పార్లమెంటు కార్యదర్శి శ్రీ కేశర్, సైనిక కార్యదర్శి కల్నల్ చటర్జీ, ప్రభృతులు వెంటరా పార్లమెంటుకు వచ్చారు. సభ్యులంతా చాల ఉత్సాహంతోనూ వున్నట్లు కన్పించారు ప్రధాని పండిట్ నెహ్రూ స్వయంగా సభ్యులందరినీ పరామర్శిస్తూ పోనీటిపు సభ్యుడు శ్రీ దామోదర్ స్వరూప్‌ను కౌగలించుకొన్నారు రఫీఅహ్మద్ కిద్వాయీ మంత్రుల స్థానాల వద్ద శ్రీ త్యాగితో ఏమిటో మాట్లాడుతూ నిలబడివున్నారు అచార్య కృపలానీ సభకు రాలేదు.

రాష్ట్రపతి ముందు హిందీలో తమ ఉపన్యాసాన్ని చదివారు. ఇందుకు అరగంట పట్టింది ఆ తర్వాత దానిని ఇంగ్లీషులో చదివారు -ఈ ఉపన్యాసంలో హిందూ కోడుబిల్లు ప్రసక్తిని ఆయన తీసుకు రావడమేకాక, ఆమోదింప బడాలన్నట్లు సూచించడం సభ్యులలో కొంత సంరంభాన్ని సృష్టించింది బిల్లుకు అనుకూలురైనవారంతా, డా॥ అంబేద్కర్‌తో సహా, ఈ ప్రసక్తి వచ్చినప్పుడు ముసిముసి గాహసించారు

ఈ సమావేశంలో ప్రభుత్వం పత్రికల పత్రరక్షణ చట్టాన్ని కూడా ప్రవేశపెట్ట నిశ్చయించుకున్నట్లు రాష్ట్రపతి తమ ఉపన్యాసంలో వివరించారు. పత్రికలకు వున్న అభివ్యక్తి స్వాతంత్ర్యాన్ని అరికట్టడమే దీనికాప్రభుత్వం ఆశయం ఎప్పుడూ కాదు కాని ఆ హక్కును దుర్వినియోగం చేస్తూ పత్రికలు స్వైరంగా విహరించ దలచుకొని ఆ స్వైర్య విహారం రాజ్యసుస్థితికి భంగం వాటిల్లేటట్లు మత సామరస్యం విఘ్నకరమయ్యేటట్లు ప్రవర్తిస్తే చేయి చేసుకోకుండా నా ప్రభుత్వం వూరుకోదు అని ఆయన హెచ్చరించారు

ఈ చట్టంలో పత్రికలకు సంబంధించిన కొన్ని వ్యవహారాలేగాక, వాక్ స్వాతంత్ర్యానికి, అభివ్యక్తి స్వాతంత్ర్యానికి సంబంధించి భారతశిక్షాసంహితలోను, దండనీతి లోనూ వున్నకొన్ని అంశాలు గూడా కొందుపరచబడి వుంటాయని

(2-వ పేజీ చూడుడు)

నిమ్మరసం ప్రభావం

లండన్, ఆగస్టు 6: నిమ్మరసాన్ని పెద్ద మోతాదులో వాడితే మడల అలంకారంమండి ప్రసరించే 'గామా' కిరణాల తీవ్రతాన్ని విరోధించే శక్తి మానవదేహానికి వచ్చుతుందనీ, కొన్ని సందర్భాలలో రేడియమ్ కిరణ ప్రసారం నుండి సంపూర్ణ రక్షణ యిస్తుందనీ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులకనిపెట్టినట్లు 'వండర్‌ఫుల్' పత్రిక నేడు వ్రాసింది పరిశోధకులు కనిపెట్టిన ప్రక్రియ విషయమై శాస్త్రజ్ఞులు కొంత సంశయము వెలిబుచ్చుతున్నప్పటికీ, ఇందువిషయమై ఇంకా పరిశోధనలు జరిగితే మంచిదని చెప్పుతున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలవల్ల నష్టం

దాదాపు లక్ష ఎకరాలకు దెబ్బతగిలినట్లు రెవెన్యూబోర్డుకు కలెక్టరు నివేదిక

మద్రాసు, ఆగస్టు 6 పశ్చిమగోదావరి జిల్లాలో జూలై నెలాఖరున ఎర్రకాల్వ ఎనమదూరు కాల్వలు పొంగినకారణంగా ఎర్పడ్డ నష్టాలను గూర్చి జిల్లా కలెక్టరు రెవిన్యూబోర్డుకు అందజేసిన వివరాలు ఈరీతిగా వున్నవి.

పశ్చిమ గోదావరి జిల్లాలో అతివృష్టివల్ల ఎర్రకాల్వ ఎనమదూరు కాల్వలు పొంగుటచే తాడేపల్లిగూడెం తణుకు, భీమవరం నరసాపూరుతాలూకాలు మొత్తంమీద దాదాపు లక్ష యకరముల పంట భూములకు దెబ్బ తగులుతుందని ఎంతమేరకు తోచింది ఎనమదూరు కాల్వలో 85 9 అడుగుల ఎత్తుకు నీరువచ్చింది 1938 సంవత్సరం నాటినుండి ఈ కాల్వకు యింతనీరు ఎప్పుడూ రాలేదు తణుకు తాలూకాలో దువ్వగ్రామంలో చాలాయిండ్లు దాదాపు500సిటిలోమునిగియున్నాయి 60 యిండ్లు కూలిపోయినవి. కంగారుతల్లపాలెం గ్రామాలలోకూడా నీటిలో అనేక గుడిసెలు ముఖ్యంగా హరిజనవాడలు మునిగియున్నవి. నీరు తగ్గిపోయిన తరువాత ఎన్ని యిండ్లు కూలిపోకుండా యుండునో చెప్ప వీల్లేదు వారిగోడు గ్రామంలో 800 యిండ్లు మునిగియున్నవి. కూలినవాటి సంఖ్య తెలియలేదు తాడేపల్లిగూడెం తాలూకా మూరంపల్లిలో 55 యిండ్లు కూలిపోయినాయి.

తణుకు తాలూకాలో 5600 ఎకరాల భూములు మునిగినవి. కొమ్మూరు, బలిపాడు, సుమ్మంపాడు, మొయ్యేరుకొల్లరి, పసలపూడి, దువ్వ, సూర్యారావు పాలెములు నీటిలో మునిగియున్నాయి. ఇతర తాలూకాలలో విస్తారమైన ప్రదేశాలందలి పంటభూములు కూడా మునిగిపోయినవి. పంటలనష్టం ఎంతేర్పడుతుందో అజ్ఞాయిషీ అనంతరమే తేలవలసియుంది పరిసారు నాటిన చాలా పొలాలకు యీ రీతిగా దెబ్బ ఏర్పడింది నష్టమైనవారు బదులు కొత్తనారును పరి విత్తనమును రైతులు కోరితే వెంటనే వాటిని యిచ్చి సహాయపడమని వ్యవసాయశాఖ డైరెక్టరు తన జిల్లా వ్యవసాయాధికారులకు తంతిద్వారా ఉత్తరవులను జారీచేసియున్నారు ఎక్కడ నూ ప్రాణం నష్టంగాని పసువుల నష్టంగాని లేదు.

'పరిస్థితి మారకపోతే సమ్మెనోటీసుతప్పదు'

రైల్వే పనివారి కోర్కెపై జై ప్రకాశ్ ప్రకటన

జబ్బల్‌పూర్, ఆగస్టు 6: ప్రస్తుత పరిస్థితులు ఇట్లాగే ఉండేట్లయితే ఆగస్టు 10 వ తేదీన రైల్వే సమ్మె నోటీసును ఇవ్వటం తప్పదని అఖిల భారత రైల్వే కార్మిక ఫెడరేషన్ అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ నేడక్కడ ప్రకటించారు. తాను ప్రధానితో సంప్రదింపులు జరిపే విషయమై ఇంతవరకూ కొత్తమార్పులేవీ లేవని కూడా ఆయన తెలియజేశారు.

తంతి తపాలా ఉద్యోగుల సమ్మె ప్రతిపాదన విషయమై ప్రస్తావిస్తూ, తుది నిర్ణయం చేపే ముందుగా వివిధ శాఖల అభిప్రాయాలను తీసుకోవటం జరుగుతున్నదని వెల్లడించారు

తమిళ్నాడు కాంగ్రెసు విజ్ఞప్తి

పళని, ఆగస్టు 6: ప్రస్తుత క్లిష్టపరిస్థితులను పట్టి రైల్వే కార్మికులు తమ సమ్మె నిర్ణయాన్ని విరమించుకోవలసినదని విజ్ఞప్తి చేస్తూ తమిళ్నాడు కాంగ్రెసు సంఘం నేడక్కడ ఒక తీర్మానం చేసింది. సమ్మెను కొందరు రాజకీయ జాయకులు స్వలాభాపేక్షతో జరిపిస్తున్నారనీ, కాబట్టి ప్రజలు దానిని సమర్థించకుండ విరిచి, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనటంలో ప్రభుత్వంతో సహకరించవలసిందనీ ఆ తీర్మానం ప్రజలను కోరింది.

కార్మిక శ్రేయస్సుకు రైల్వే ప్రణాళికలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 1951-53 లో రైల్వే కార్మిక శ్రేయస్సు కోసం 795 లక్షాలు ఖర్చయే కార్యక్రమాన్ని రైల్వేలు కొనసాగిస్తున్నవని నేడు అధికారరీత్యా ప్రకటించబడినది. ఇందులో అత్యావసర నివాసాలు మంచి రకం ఇళ్ళను కట్టటం, కొత్త ఆస్పత్రులను తెరవటం, ఉన్నవాటిని అభివృద్ధిచేయటం, కొత్త కాంటీన్లను తెరవటం మొదలైన కార్యక్రమాలు ఉన్నవి అచ్చగా ఇళ్లు కట్టడం కంటే మూడున్నర కోట్లు ఖర్చు పెట్టబడుతున్నది

60 ఆస్పత్రులు, 800 డిస్పెన్సరీలు, చాలా కాంటీన్లు, ఉచిత సౌకర్యాలతో విశ్రాంతి భవనాలు, విద్యోదక్రీడలు సహకార సంఘాలు మొదలైనవి ఈ కార్యక్రమాల కింద రైల్వే కార్మికులకు సమకూరగలవు.

భారతి
1951 ఆగస్టు సంచికలో
మహాకవి గురజాడ అప్పారావుగారి
కథానిక - సంస్కర్తహృదయం
శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారి
పద్యాలు - తేజోలహరి
కథలు:
ధర్మమీటరు: — కొవ్వలి లక్ష్మీనరసింహరావు
చిట్టిబాబు — అనుండి నాం యనమూర్తిగారు
కురువృద్ధు — వాటిక
వ్యాసాలు:
సౌభద్రుని ప్రణయయాత్ర: వి. సీతారామారావుగారు
మారిస్‌మేటర్ లింక్. —పారనంది జగన్నాథస్వామిగారు
సిరియాళ చరిత్ర: శిష్టా రామకృష్ణశాస్త్రిగారు
ఇతర రాజకీయ, వైజ్ఞానిక వ్యాసాలతో.

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ శు॥ చవితి
1951-సం॥ ఆగస్టు 7 మంగళవారం
మం॥ చవితి వ 8-26 ఉ॥ 10-58
వర్జ్యం లే 7-38 ల 9-11 వ.
సు॥ పంచమి ఆగస్టు 8 బుధవారం
బు॥ పంచమి వ 8-20 హ॥ వ 11-30
వర్జ్యం లే 7-31 ల 8-8 వ.

ఆంధ్రపత్రిక

ఒకరోజేమి యిరువదియేడు సంవత్సరములు నిరవధికముగ ప్రచురితమగు తన పుస్తకములకు గల జాతీయతను మరియు తన పుస్తకములకు గల జాతీయతను కలగజేయుచున్నవి కాబట్టి ఆంధ్రదేశమంతటా ఆదరణీయమగు పత్రిక (మహాభారతము) వెంకట్ (మహాభారతము)

ఖర సం॥ శ్రావణ శు॥ చవితి
మంగళవారం

నెహ్రూ స్పష్టీకరణ

"కాశ్మీరుమీద దాడి చేస్తే, భారతభూభాగంపై దురాక్రమణ జరిపినట్లే అవుతుంది. అట్టి దురాక్రమణను మా సర్వ శక్తులా మేము ప్రతిఘటించి తీరుతాము" ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధానమంత్రి ఆగస్టు 1 వ తేదీ పంపిన లేఖకు సమాధానం ఇస్తూ చేసిన ఈ హెచ్చరికను లియాఖత్ అలీఖాన్ గారు భారతదేశం పాకిస్తాన్‌తో యుద్ధాన్ని కోరుతున్నదని ప్రచారం చేయడానికి వినియోగించుకోవచ్చు. భారతప్రధాన మంత్రి మనస్తత్వం ఈవిధంగా ఉంటే తాను ఢిల్లీ వచ్చి సంప్రతింపులు జరిపితేమాత్రం ఏమి ప్రయోజనం అని ప్రశ్నించవచ్చు.

కాశ్మీరు భారతదేశ అంతర్భాగం అని పాకిస్తాన్ అంగీకరించదు కనుక కాశ్మీరుగాక భారతభూభాగంపై పాకిస్తాన్ దాడి చేయదనిమాత్రం లియాఖత్ అలీఖాన్‌గారు హామీ ఇస్తామంటారు. ఇందువల్ల పాకిస్తాన్ తిరిగి కాశ్మీరుపై దాడి జరిపే అవకాశం లేకపోలేదని భారతప్రభుత్వం భావించవలసి వస్తున్నది మన ప్రభుత్వం ఈ విధంగా అభిప్రాయపడేందుకు ఆధారాలున్నట్లు ఆగస్టు 5 న నెహ్రూ లియాఖత్ అలీఖాన్ లేఖకు పంపిన సమాధానం స్పష్టం చేస్తున్నది. పూంచ్‌కి 15 మైళ్ల దూరంలో ఉన్న రావల్కోట్‌కు క్రిందటి మాసారంభంలో పెషావర్ నుంచి ఒక బ్రిగేడ్ వచ్చింది ఈ విషయాన్ని కాశ్మీర్లోని సమితి సైనిక పరిశీలనకు తెలిపి, ప్రయోజనం ఏమీ లేకపోయిన పరిస్థితుల్లోనే భారత ప్రభుత్వం పరిహద్దులలో సైనిక సజ్జీకరణ ప్రారంభించింది

కాశ్మీరుపై దురాక్రమణ జరపడానికి కాకపోతే పాకిస్తాన్ హఠాత్తుగా పూంచ్ సమీపానికి సైన్యాన్ని ఎందుకు రప్పించింది? 1939లో జర్మనీ-రష్యా ఒడంబడిక జరిగిన తరవాత రుమేనియా సరిహద్దుల్లో సోవియట్ విమానాలు తిరుగుగా, విశేషంగా కన్పించడం గురించి హిట్లర్ స్టాలిన్‌కు ఆక్షేపణ తెలిపితే, అది నాట్లకాలమనీ, ఆ ప్రాంతంలో గోధుమవిత్తనాలు చల్లడానికే ఆ విమానాలు ఆ ప్రాంతంలో విహరిస్తున్నవనీ బదులు చెప్పాడని ప్రతీతి. రావల్కోటకు పెషావరునుంచి సైనికదళాన్ని రప్పించడానికి అలాంటి కారణాలను మించి లియాఖత్ అలీఖాన్‌గారు ఏమీ చెప్పలేరు కాని ఈ సైనిక సమీకరణ, కీలక ప్రాంతాల్లో సైనికదళాలను ఉంచడం పూర్తి అయిన తరువాతనే లియాఖత్ అలీఖాన్ బిగించిన పిడికిలిని ప్రదర్శించడం మొదలుపెట్టిన సంగతి యథార్థం కాదని పాకిస్తాన్ ప్రధానమంత్రి అయినా వాదించలేరు

అలాగే సరిహద్దులలో సేనలను నిలిపి ఏకక్షణంలో అయినా యుద్ధం ప్రజ్వరిల్లడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించి శాంతి సంప్రతింపులు జరిపి ఏం ప్రయోజనం అనే తమ వాదమే సహేతుకమైనదని ఋజువు చేయలేరు సరిహద్దులలో సేనలను ఉంచి పండిట్ నెహ్రూ శాంతి సంప్రతింపులకు ఢిల్లీకి ఆహ్వానించడాన్ని విమర్శించిన లియాఖత్ అలీఖాన్‌గారి ప్రవర్తన ఇంతకంటే నాణ్యంగా ఉందా? పిడికిలి బిగించి సంప్రతింపులకు కిరాయి రావలసిందని లియాఖత్ అలీఖాన్ పండిట్ నెహ్రూను ఆహ్వానించడంలో పాకిస్తాన్ శాంతికాముకత్వం వెల్లడి అవుతున్నదా? పండిట్ నెహ్రూ తన సమాధానంలో స్పష్టం చేసినట్లు "శాంతి, పిడికిలి బిగించి ముష్టి ప్రదర్శనాలు సాగించడంవల్ల సిద్ధించేది కాదు"

పాకిస్తాన్ ప్రధానమంత్రికి అర్థమయ్యేటట్లు చెప్పడానికి పండిట్ నెహ్రూ సమాధానానికి మించిన మార్గం లేదు ఢిల్లీలో కొందరు, పాకిస్తాన్‌లో యుద్ధోన్మాదులు జరిపినట్లు, రక్తంతో, భారతదేశాన్ని రక్షిస్తామని ప్రమాణాలు చేశారు భారతదేశంలో ఇలాంటి ప్రదర్శనాలు అవసరంలేదు పాకిస్తాన్‌లో జరిగినట్లే భారతదేశంలోకూడా జరగడంవల్ల యుద్ధప్రమాదం వన్నిహితమౌతుంది గాని, యుద్ధం నివారణ్యంగాదు. పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కోవడానికి భారతప్రభుత్వం తగిన దర్యలు తీసుకోగలదు తీసుకుంటున్నది అట్టి దర్యలకు ప్రతిబంధకం కాగల ఏ పనినీ చేయకుండటమే భారత పౌరులందరి విధ్యుక్త ధర్మం

కాకినాడ విద్యుత్ సరఫరాలో అవరోధాలు

పురపాలకసంఘ నిరసన

కాకినాడ, ఆగస్టు 6. పురపాలక సంఘసభ్యులు మొన్న సాయంకాలం యింటి నీతాపతిగారి అధ్యక్షతనుమ అత్యవసర సమావేశం జరిపి, పట్టణంలో విద్యుత్ సరఫరా తరచువిలచిపోయి, ప్రజలకు అసౌకర్యకాలు యిబ్బందులు కలిగిస్తున్నందుకు తమ తీవ్రనిరసనను వెల్లడించారు ప్రభుత్వంస్థానిక విద్యుత్ సరఫరా శాఖ్రాన్ని గత మే 15 వ తేదీనపరం చేసుకొన్న నాటి నుంచి పరిస్థితులు మరీ అధ్వాన్నమై పట్టణం తరచు అంధకార బంధురమౌతున్నది. విద్యుత్ సరఫరా రాత్రి వేళలలో నే కాక పగటిపూటకూడా తరచు ఆగిపోతున్నందువల్ల విద్యుత్ పై ఆధారపడి పడిచే యంత్రాలు, ఆపరేషన్లు నిలిచిపోతున్నాయి నేరాలు, రోడ్డుప్రమాదాలుజరిగేందుకు ఎక్కువ అవకాశం దొరుకుతోందని పురపాలక సంఘం ప్రభుత్వానికి తెలియచేస్తూ తీర్మానం చేసింది అంతే కాకుండా-పురపాలకసంఘంవారు స్థానిక పవర్ హౌస్‌ను యీ పట్టణానికి మాత్రమే వుపయోగపడే విధంగా నిర్మించి వుండగా యిప్పుడు ప్రభుత్వంవారు యిందునుంచే జిల్లాలోని యితరప్రదేశాలకు, గ్రామాలకు విద్యుచ్ఛక్తిని వినియోగిస్తున్నారనీ, అలా చెయకుండా యీ పట్టణావసరాలకు మున్ముందుగా విద్యుత్ సరఫరా చేయించమనీ తమ తీర్మానంలో సూచించారు

చర్చలలో విద్యుత్ సరఫరాపట్ల ప్రజలెంతగా విసుగుదల చెందిందీ పలువురు సభ్యులు వివరించారు ప్రభుత్వము యీ సంస్థను స్వాధీనం చేసుకొన్నప్పటికీ "చేపనలైచేపకాస్కీ..." పనుపరించి కొత్త యింజన్లు ఏర్పాటు చేయకపోవడాన్ని గురించి కూడా ప్రసంగించారు. ఈ సందర్భంలో ఎసిస్టెంటు ఎలక్ట్రికల్ యింజనీరుగారిఅభిప్రాయాలతో ఏకీభవించ వీలులేదని కమిషనరు పుత్తరం వ్రాయాలనీ, గ్రామాలలో కొత్తగా మంజూరుచేసే విద్యుత్ వినియోగాలు నిలుపుదల చేయాలనీ, నగరవాసుల అవసరాలు మున్ముందుగా తీర్చాలనీ సభ్యులు వ్యక్తపరిచారు. (స్వ వి)

అణుశక్తియుగ జీవితం - 2

పాత భావాలకు బదులు కొత్త భావాలు

బెర్ట్రాండ్ రస్సెల్

మన పూర్వీకులు భావ అనేది కని పెట్టిన తర్వాత మనకు పూర్వ సంప్రదాయం అనేది ఒకటి ప్రబలమైంది [illegible] పూర్వ సంప్రదాయం అనేది [illegible] పురోభివృద్ధి [illegible] అంటే కాదు, మన పురోభివృద్ధికి ప్రధాన ప్రతిబంధకం కూడా అయింది ఇది మన అభివృద్ధికి ఎట్లా పుపకరించిందో పరిశీలిద్దాం. వ్రాయడం, చదవడం, లెక్కలు గుణించడం, యీ మొదలైన విద్యలు మన పూర్వులనుండి మనకు పారంపర్యముగా వచ్చిన సంప్రదాయములే. సంప్రదాయానుగతమైన జ్ఞాన సంపద అనేది లేకపోతే, ఏ తరానికి ఆతరం కొత్తగా యివన్నీ కని పెట్టడం ప్రారంభిస్తే మనగతి ఎట్లా వుంటుందో వూహించండి. అనేకములైన కళలు, శిల్పవిద్యలు, శాస్త్రములు యివన్నీ మనకు పూర్వీకుల సంప్రదాయంగా లభించకపోతే, మనజీవితం ఎట్లా గడుస్తుంది? మనపూర్వుల సిద్ధాంతాలు ఏవైనా బాగాలేవని మనం ధిక్కరిస్తే ధిక్కరింతుమాగాక! మన పూర్వులు సంఘచితభావాలు కలవారని నిందించితే నిందింతుమాగాక! మొత్తం మీద వారిని ఆధారంగా చేసికొని వారి ఋజువులమీద కెక్కి పైకి రావలసిన బాధ్యత మనదు.

పూర్వుల విజ్ఞానసంపదను, పూర్వుల ధర్మసిద్ధాంతములను గౌరవించడం కొంతవరకు అవసరమే. కాని, యీ పూర్వాచార సంప్రదాయాభిమాన గౌరవము మితిమీరి శ్రుతిమించి అనేక విధాల అనర్థకారణమై విశాళపాతు పైంది. అంతులాలమరంటే మనవు డెప్పుడు సులభంగా తన పద్ధతులను మార్చుకోగలడు. సంస్కరణములు మూలంగా సంస్కారం పొందుతాడు అవాంఛనీయమైనవాటికంటే, అవాంఛనీయ డెప్పుడగా మార్చుకొందుకూ ఉంటాడు పాతకాలపు అవాంఛనీయతలో పుట్టి పెరిగిన మనుష్యులకంటే యీ కాలపు వనవాసరీతులు ఇంకా ఎక్కువ సులభంగా మార్చ్ సంస్కరణములకు వశవర్తులు అవుతారు. గత 150 ఏండ్లలోను అవాంఛనీయ మూలక ప్రపంచము యొక్క జీవిత విధానం చాలా మారిపోయింది. జీవనోపాధులే మారిపోయినాయి. పాఠ్య పదుపాయములకు కావలసిన సాధనోపకరణములు కూడా మారినవి. ఖర్చుకడానికి కావలసిన కనిష్టాపన్ప తికి లోటులేని పరిస్థితి ప్రజలకి ఏర్పడింది.

ఇంతేటి మార్పు యీ మానవ ప్రపంచంలో ఎట్లా కలిగిందంటే, విజ్ఞాన నైపుణ్యంవల్లనే / ఇటువంటి మానవ శాస్త్ర విజ్ఞాన వినియోగం మూలంగా మానవకోటికి ఎక్కువ క్షేమాభ్యుదయం కలుగకలేనంటే, చిత్రప్రవృత్తి కూడా కొంత సంస్కారం పొంది మార్పుకావాలి కాని యీ ఆధునిక యుగంలో మనవు ఉన్నటువంటి పెద్ద లోపమే యిది. పరిణామ చిత్త సంస్కారం కలుగకలేదు యంత్రాలతో భౌతిక శాస్త్ర ప్రజలో నిరిగా పమృద్ధిగా వస్తూర్పత్తి చేస్తున్న యీ నవ యుగంలోకూడా, కేవలం భూమిదున్ని లేమి అనుభవిస్తూ ఉండిన పాత కాలపు వాటి అభిప్రాయాలు, అభిమతాలు మనలను విడిచిపెట్టకుండా ఉన్నాయి.

సామర్థ్యాధిక్యత

మనకిప్పుడు కొత్త కొత్త రాజకీయ సిద్ధాంతాలు, పాంఘిక వ్యవహార సూత్రాలు అవసరమైనాయి. కారణం ఏమిటంటే, మంచిపనులు చెయ్యడానికిగాని, చెడ్డపనులు చెయ్యడానికి గాని మనకుగల సామర్థ్యం ఎక్కువైంది. గత శతాబ్దాలలో అధికసంఖ్యాకులు గర్భదరిద్రం అనుభవిస్తూ ఉండేవారు. ఏదైనా హెచ్చుమంగాని అంటువ్యాధిగాని వచ్చి కొంతమంది నశిస్తే చేతిప్పు జనసంఖ్యభూమికిభారంగా ఉండేది యుద్ధాలు చేసి గెల్చిన పక్షాలు భూమికి అధిపతులయ్యేవారు రాజ్యము విరభోజ్యముగా ఉండేది. ఈ పరాక్రమవంతులైన సామంతులు తాము జయించిన ప్రజల చేత నిర్దాక్షిణ్యంగా బానిస వాళ్లని చేయించుకొని, తీవ్రంగా అనుభవించే వారు

ఫ్రాన్సులో ప్రజావిప్లవం వచ్చిన తరవాతే యీ సామంతాధికారవర్గముల ఆధిపత్యం క్రమేణ తొలగిపోయి ప్రజాదుర్గళను తగ్గించే మరొకవిధానం అమలులోకి వచ్చింది. మహాద్వాదశ క్షామాలు పోయినాయి వైద్యవిద్యాభివృద్ధివల్ల జనవాళివంచేసే అంటువ్యాధులు లదుగంటినాయి జనోత్పత్తి ప్రమాణంకూడా తగ్గినందువల్ల ప్రజల జీవిత సౌఖ్యానుభవం ఉచ్చస్థితిలోకి వచ్చింది కడుపు కక్కుర్తి చేత క్షుధార్తిచేత జంతువులు పరస్పర సంహారంచేసుకుంటాయి. వస్తుసమృద్ధి కాని వెనుకటి యుగంలో మానవులు కూడా కొంటెకము లనుభవించి, కలహించి, కృశించి, అకాల మరణాల పాలైనారు

ఈ దుస్థితి లోకానికి తొలగిపోవడానికి శాస్త్రవిజ్ఞానాభివృద్ధియే కారణం-దీనికి తోడ్పాటుగా, ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వమున్నూ, జనోత్పత్తి సంఖ్యాప్రమాణం తగ్గడమున్నూ ముఖ్యదోహదములైనాయి ఈ రెండు ఉపపాధక విధానములు లేకపోతే, యంత్రపరిక్రమ భివృద్ధి మూలంగా లోకంలో దారుణమైన ప్రజాపీడనం, దాసిపత్వం బయలుదేరి కనివిని యెరుంగని విలయం సంప్రాప్తించేది

ముఖ్య లక్షణాలు

పశ్చిమరాజ్యాల జీవిత వ్యవహార పద్ధతిని కాపాడవలసి ఉన్నదనిన్ని తూర్పు రాజ్యాలవల్ల యీ జీవితవ్యవస్థ భగ్నకాకుండా చూడవలెననిన్నీ విశేషంగా ప్రస్తావించడం మనము వింటూనే వున్నాం కాని, పశ్చిమ రాజ్యాల సంప్రదాయ విధానం ఏమిటో, దాని ప్రధాన లక్షణము లేమిటో మనం స్పష్టంగా అవగాహన చేసికొనడంలేదు మానవుల సౌఖ్యానుభవానికి కావలసినంత మేరకు వస్తూత్పత్తి చేయడానికి వీలుగా అవసరంగా ఎక్కువ గంటలకాలం శరీరకష్టం చేయనక్కర లేకుండా విశ్రాంతికాలమును ఆనందదాయకంగా సద్వినియోగం చేయుటకు తగిన సంస్కారం కలిగియుండేటట్లుగా అవకాశం కలుగచేసే వ్యవహార విధానాన్ని పశ్చిమరాజ్యాలు అనుసరిస్తున్నాయి. ఒక మనిషి చేసే కష్టంవల్ల ఒక మనిషియొక్క భుక్తార్థానికి మించిన వస్తూత్పత్తి చేయుటకు వీలుకలుగుతోంది తత్ఫలితంగా మూలంగానే పశ్చిమ రాజ్యాలు అవలంబించే వ్యవహారపద్ధతి సుసాధ్యమవుతోంది కాని, యీ వ్యవహార విధానానికి బాహ్యశత్రువులు, అంతరంగశత్రువులూ కూడుతున్నారు. బాహ్యశత్రువులు ఎవరంటే యీ విధానం చూచి అసూయపడేవారు వారి ద్వేషం విశాళపరంగా విమిడిస్తుంది అంతశ్శత్రువు లెవరంటే, పాతియుగానికాటి భావోద్రేకాలు, రోషావేశాలు కలిగి ప్రవర్తించేటటువంటి వారు

దుర్భిక్షంతో కొటకముల పాలైన కొట్ల ఒకరికొకరు పీడించుకొని పరస్పరంగా పోరాడుకొని జీవించవలసిన అగత్యం యిది గనుక అటువంటిచోట్ల పీరావేశాలు రోషావేశాలు ఉండడం అవసరమే భుక్తిలోనం ఒక నిమిషం ఇంకొకడు పండెత్తినప్పుడు ఎవడో ఒకడు పాడవుతాడు, అటువంటి పోరాటంలో పేర్వురుజాతులు, పేర్వురుజాతుల కూటములూ, అయిక్యరాజ్యాల పనితో పరస్పరం యుద్ధంచేసి పోరాడుతూఉండడం సంభవించేది

ప్రాచ్య - పశ్చిమ సంఘర్షణ

ఇప్పుడు రష్యాకు పశ్చిమరాజ్యాలకు ఏర్పడిన సంఘర్షణకు పై విషయాలు వర్తిస్తాయి ఏ పశ్చిమరాజ్యాలను ధ్వంసంచేస్తానేగాని తాను వృద్ధిలోకి రాలేమని రష్యనులు సంకల్పిస్తున్నారో అటువంటిస్థితిలో అటువంటి రష్యాను అణగ త్రొక్కితేకాగాని శాసుపడ జాలమని పశ్చిమరాజ్య కూటం సహజంగా భావిస్తోంది. ఇటువంటి తలంపులతో ప్రవర్తించేటప్పుడు, యీ తలంపు లే తిష్ఠమాతాయి తుట్టతుదకు.

'ఏ' అనేవాడు విస్తోలుపుచ్చుకుని "బి" అనే వాని వెంటబడితే, "బి" అనే వాడుకూడా విస్తోలు చేతబట్టి ఏ అనే వాణ్ణి వెంటాడితే, ముందుగా ఎవడు ఎవణ్ణి చంపగలడా అనేది వారిద్దరి మధ్య ఏర్పడిన సమస్యగా ఉంటుంది. ఉభయులకూ మధ్య ఏర్పడిన రోషం ఉద్రేకం దురభిప్రాయంవల్ల నే యీ వైరావేశం కలుగుతోంది ఈ వైరావేశం యీకాలంలో ఉండవలసినదికాదు. ఇది పాత యుగంలోని క్షాత్ర ధర్మం. ఇది ఇప్పుడు అవసరం

రష్యాకుగాని, పశ్చిమ రాజ్యాలకు గాని పరస్పర శత్రుత్వం ఉండనవసరంలేదని, ఉభయపక్షాలు గ్రహించేయెడల, ఆయుధ నిర్మాణం కోసం ఆహారద్రవ్యం వ్యయం చేయవలసిన అగత్యం ఉండదు ఉభయ రాజ్యాలవారు పరస్పర వ్యాపారాభివృద్ధివల్ల అనేక లాభాలు పొందగలరు అటం బాంబుల భయోత్పాతములు లేకుండా పోతాయి అపార జనవినాశనభయం కూడా పోతుంది ఎదిరిపక్షం సబబుగా ప్రవర్తించనం లేదనేభావంతోనే ఈ విరోధభావం ప్రబలమౌతుంది ఎవరికివారు తాము ధర్మసంస్థాపనార్థం కత్తికట్టక తప్పదని వాదిస్తూఉంటారు. తన అస్తిత్వాన్ని, అభివృద్ధిని కప్పిపుచ్చుటకోసం ఈ వాదన—ఈ దుష్టశక్తుల, కిష్టరక్షణవాదం అంతా, తన అస్తిత్వ విరోధాలకి కల్పించిన కృత్రిమ ఆచ్ఛాదన తప్ప మరేమున్నీ కాదు.

ఇటువంటి మనోవైకల్యమును తొలగించడానికి ఒక దివ్యమైన మూలికను సంపాదించినామనుకోండి ఈ మూలికను, స్టాలిను, ట్రూమను లీద్దరు మాత్రమే సేవించి వారసుకోండి అప్పుడు ఏం సంభవిస్తుంది? వారిద్దరు ఒక తటస్థప్రాంతంలో కలిసికొని చేతులు కలిపి ఒకరి కొకరు అభివందించి ఆలింగనం చేసుకుంటారు. ఇద్దరూ కలిసి ఖులాసాగా ఏదైనా పానీయం తాగుతారు ఒకరినొకరు ఇంకొకరు నవ్వుతూ, జాకంపె నువ్వు ఏ విధంగానూ తీసిపోయే వాడిని కావు భాయి!" అని పరమంగా సంభాషించి ఉభయులకూ మధ్య ఉన్న వివాదములను, సమస్యలను ఒక అరగంటలో పరిష్కరించుకుంటారు సంతోషంగా స్వదేశాలకు జడ్డారు. కాని, అప్పుడు, మోలటోవు ఉగ్రుడై స్టాలినును చంపివేస్తాడు అమెరికను సెనెటు సభ్యుడైన మూకార్తీ గారు ట్రూమను పై స్వైరా రోపణలు చేసి తన మాట నెగ్గించుకుంటాడు. అనంతరం, ఉభయరాజ్యాల ప్రజలున్నూ "వెనుకటి సుణమేలమాను విపరీతమనుకుంటే" అన్నట్లుగా యథాప్రకారంగా వారి అవివేక ధోరణిలో వారు ఉంటారు

దృక్పథంలో మార్పు రావాలి

వినోదంగా యీ కట్టుకథ నేను ఎందుకు చెప్పానంటే, యీ అంతర్జాతీయ దుస్థితికి మనం ప్రభుత్వాలను నిందిస్తే ప్రయోజనంలేదు జనబాహుళ్యంలోనే కొత్త దృక్పథం ఏర్పడాలి. కొత్త నీతిసూత్రం అనుసరించడం కాదిది. మన స్వలాభం మనం సరిగా గ్రహిస్తే చాలునని నా వాదన

"ఏ" అనేటటువంటి గుర్తుపెట్టిన యీ పద్ధతిని మీరు అనుసరిస్తే సంగ్రామము జరిగి మీలో పగంమంది సంహరింపబడతారు. మిగిలిన పగంమంది అష్ట కష్టాల పాలవుతారు. కాని, "బి" అని గుర్తుపెట్టిన రెండో పద్ధతిని మీరు అనుసరిస్తే, మీరందరూ సుఖంగా వర్ధిల్లుతారు అని మనము లోకానికి బోధిస్తే, లోకంలోని ధర్మోపదేశకులందరూ మనమీద ధ్వజమెత్తుతారు "అయ్యా, ధర్మ ప్రతిష్ఠాపన కోసం ప్రాణమైనా సమర్పించవలసిందే మీరు బోధించే స్వలాభ కాంక్షలు కేవలము "తుచ్ఛ సుఖములే మీపాల పైరేసియల్"

మనపూర్వులు ఇటువంటి స్వలాభాపేక్షులై స్వార్థపరులై ప్రవర్తించడం వల్ల నేమో వారు మన జాతియొక్క ప్రతిభా గౌరవములను ప్రకాశింపజేసిందే! స్వలాభం కోసమూ మనం పోరాడితే కీటువంటి మాట అనవద్దు! వినవద్దు! ద్రవ్యలాభాలు చెక్కదూచే కార్లను తుంగలో తొక్కండి మన ముందరమా దీరులమైశౌర్యంతో బ్రతికాలి! ఈశ్వరాజ్ఞ అయితే, పరాక్రమం చూపి ప్రాణాలు విడవాలి!"- అని యీ ప్రకారంగా ప్రజను ప్రబోధిస్తారు. అప్పుడు మనమాట లేమీ పాగవు. ప్రజలలో వీరావేశం పురి ఎక్కించిన తర్వాత మంచిమాట చెప్పవందుకు మనలను పిరికి పందలని ప్రజలు నిందిస్తారు కొత్తగా ఒక జనాభా మనలను వెంటాడి వేటాడి మన భరతం పట్టిస్తారు మనం ధైర్యం లేని భీరువుల మనిన్ని తాము ధీరులమనిన్ని మన యెదుట ప్రజలు పలుకుతారు

ఈ కాలంలో ప్రజలకు ఎటువంటి చిత్త సంస్కారం కలుగకలేనో మన విద్యాధికారులు గ్రహిస్తే ఒక్క పురుషాంతరం పూర్తిఅయ్యేలోగానే ప్రజ అచిత్రప్రవృత్తిని పూర్తిగా మార్పు చేయవచ్చు ఈ మార్పువల్ల ప్రపంచమంతా తారుమారై పోతుంది. పాతకాలపు క్షాత్ర ధర్మ గౌరవభావం ఒకటి మనలను ఆవేశించి ఉంది దానిమూలంగానే యీ వీరావేశాలు కలుగుతున్నాయి ఈ కాలంలో ఆభావాలు ప్రబలి ఉండడం మానవ మూర్తత్వం తప్ప మరేమీ లేదు "ఆశ్చరభ" అని మనలను యుద్ధరంగానికి ఉరికించే మనస్తత్వం ఒకటి మనలో ఉంది.

ఆధునిక వ్యవహార తంత్రం

అటువంటి మనస్తత్వంతో అంతర్జాతీయ బ్యాంకు వ్యవహారాలను విమర్శించి చూడండి ఇదివరకు మొదటి యుద్ధానంతరం క్రీడమైన ఆర్థిక మాంద్యం ఏర్పడింది. యూదుల వందలకొద్దీ జర్మనీలోనుంచి పళ్లగొట్టి తేలేసి గాని ఆర్థిక మాంద్యం పోదని అప్పటి వాణ్ణి పార్టీవారు అన్నారు. ధనికుల వందలని తొలగించి వారిని దివాలా చేయిస్తే మనమందరం ధనికులు మవుతామని రష్యనులన్నారు. ఇటువంటి సిద్ధాంతాలు అటువంటి ఆర్థిక మాంద్యకాలంలో బయలు దేరడం వింతకాదు కాని రోషావేశాలను నిగ్రహించుకోవలసిన వివేకం అంటూఉంటే ఇటువంటి అవ్యక్త ధోరణులు ఏర్పడవు భిన్న వర్గాలవారికి మధ్య పరస్పర స్వలాభి సంఘర్షణ ఏర్పడిందంటే, అందుకు కారణం ఉభయులకూ మధ్య అవ్యక్తరోషావేశాలు ప్రబలం కావడంవల్లనే ఆ సంఘర్షణ ఏర్పడుతోంది

మనం యీ కొత్త యంత్రయుగంలో సుఖంగా కాలక్షేపం చేయవలెనంటే, యీ నూతన యుగధర్మానికి అనుగుణముగా, మన వ్యవహార తంత్రమును మార్చుకోవాలి. పాతిభావాలను పారదోలి వాటిస్థానే కొత్తభావాలను నెలకొల్పాలి ఏకత్వప్రాధిపత్యం పోయి న్యాయబుద్ధి కావాలి పశుబల ప్రయోగంపోయి జ్ఞానబల ప్రయోగం కావాలి పోటాపోటీలుపోయి తోడ్పాటునూ సహకారమున్ను ఏర్పడాలి మానవకోటిని యావత్తూ ఏక కుటుంబంగా పరిగణించాలి ప్రకృతి సిద్ధమైనప్రాపంచిక సంపత్తిని సమష్టి లాభ వినియోగానికి తెలివి తేటలతో పెంపొందించుకోవాలి లోకకల్యాణాభ్యుదయమునకై అందరము కలిసి పడవలిగాని, భిన్నశత్రులుగా విడిపోయి విలయవినాశ మార్గము అనుసరించకూడదు.

ఇందుకొరకై కావలసిన మానసిక పరివర్తనం ఒక్కక్షణంలో వచ్చేది కాదు యువకుల వందరినీ ప్రాపంచికవాళాలతో తర్ఫీయతు చేయకుండా, ప్రపంచ పౌరులుగా వారిని తయారు చేస్తే ఒక పురుషాంతరం పూర్తి అయ్యేలోగా గొప్ప మార్పు రాగలదు అందుకు అందరూ మనల వారిని చేయిస్తే ఉభయంకర మహాప్రపంచ విలయమునకే ఆహుతి కాకుండా మానవాళిలో ఏ అల్పాంశమైనా మనుగడ సాగించగలం

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

పోటీలేకుండా ఎన్నికైన అభ్యర్థులు

గుడివాడ, ఆగస్టు 4 తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘమునకు గుడివాడ తాలూకానుండి యీ దినువారుపోటీ లేకుండా ఎన్నుకోబడినట్లు, ఎన్నికోద్యోగి సత్తా రామకృష్ణయ్య గారు ప్రకటించారు

(1) మలిరెడ్డి పకీరు రామదాసు రెడ్డి (జగ్గార్జవపురం)

(2) తాడుపుగంటి లింగయ్య (నందివాడ) (3) వల్లూరుపల్లి బుల్లెయ్య (దొండపాడు), యెర్నేని వెంకటేశ్వర రావు (మదిపోపల్లి), వల్లభనేని రామబ్రహ్మం (జిమిగొల్లపల్లి) నందిపాటి వెంకటరెడ్డి (పామర్రు)

బందరు తాలూకా

బందరు, ఆగస్టు 4. తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘమునకు బందరు తాలూకా నియోజకవర్గాలనుండి యీ దినువ పేర్కొన్నవారు పోటీలేకుండా ఎన్నికైనట్లు, ఎన్నికోద్యోగి యర్రంశెట్టి కృష్ణమూర్తిగారు తెలుపుతున్నారు

కంకటావ-కప్పలదొడ్డి కోలపల్లి లక్ష్మయ్య, మునిపెడ-బంటుమిల్లి పిన్నింటి పమిశేశ్వరరావు, మల్లవోలు-పోలవరం తుమ్మల త్రిరంగం, ముక్కొల్లు-పడుపూరు పమ్మెట అక్కయ్య జాయుడు, పెమ్మరు-ముల్లేశ్వరం: మానపడ్డి రామారావు, చిన్నగొల్లపాలెం-కృత్తివెన్ను. భావరాజు వెంకటపతిరావు, కంచడం-కాళ్లకూరు: వల్లమోతు వీర్రాజు గారలు.

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ నామినేషన్లు దాఖలు

మూలపాడు, ఆగస్టు 3 పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ సభ్యత్వ్యములకు యీ తాలూకా కాంగ్రెసు సంఘ సభ్యత్వ్యములనుండి ఎన్నికోద్యోగి అయిన కొత్తపల్లి ఉమామహేశ్వర రావుగారికి స్థానిక రహదారి బంగళాలో నిన్న ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు, తామినేషన్లుదాఖలు చేయబడినవి కాపులపాడు నియోజకవర్గమునుండి జిల్లా సభ్యత్వ్యమునకు 2 నామినేషన్లు, తాలూకా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 8 నామినేషనులు ముసునూరు నియోజకవర్గమునుండి జిల్లాకాంగ్రెసు సభ్యత్వ్యమునకు 2 నామినేషనులు, తాలూకా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 8 నామినేషనులు. ముక్కొల్లుపాడు నియోజకవర్గమునుండి జిల్లాకాంగ్రెసు సభ్యత్వ్యమునకు 8 నామినేషనులు తాలూకా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 4 నామినేషనులు, రమణక్కపేట నియోజకవర్గమునుండి జిల్లాకాంగ్రెసు సభ్యత్వ్యమునకు 8 నామినేషనులు తాలూకా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 4 నామినేషనులు, కోదూరుపాడు నియోజకవర్గమునుండి జిల్లా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 4 నామినేషనులు, తాలూకా కాంగ్రెసభ్యత్వ్యమునకు 4 నామినేషనులు, ఆగిరిపల్లి నియోజకవర్గమునుండి జిల్లా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 2 నామినేషనులు తాలూకా కాంగ్రెసు సభ్యత్వ్యమునకు 2 నామినేషనులు, నూజివీడు పట్టణమునకువున్న ఒక్క జిల్లా కాంగ్రెసు సభ్యత్వ్యపు స్థానమునకు (మేకల రామయ్యగారు) ఒక్కటే నామినేషను దాఖలుచేయబడినవి ముసునూరు నియోజకవర్గమునుండి జేవి నేని బాగభూషణంగారు తమ తాలూకా సభ్యత్వ్యపు నామినేషను వుపసంహరించుకొన్నారు ఆగిరిపల్లి నియోజకవర్గములో దాఖలు చేయబడిన నామినేషన్లు అన్నియు ఒకవర్గమునకు చెందినవనియు, ముసునూరు నియోజకవర్గములోవున్న 16 ఓట్లలో 10 ఓట్లు బొమ్మకంటి వెంకటేశ్వరరావుగారి వర్గమునకునున్నూ, 6 ఓట్లు దాసరి వెంకటసుబ్బయ్యగారి వర్గమునకున్నూ, వున్నట్లు యిటీవల జరిగిన పంచాయితీ యెన్నికల ఫలితముల దృష్ట్యా స్పష్టపడినట్లు రూఢిగా తెలుస్తున్నది తిరువూరు తాలూకాలో కూడా చిట్టిగారి వర్గమునకు రెండు జిల్లా కాంగ్రెసు స్థానములు వేట బాపయ్యగారి వర్గమునకు రెండుజిల్లా కాంగ్రెసు స్థానాలు పోటీలేకుండా వచ్చినట్లు తెలుస్తున్నది.

అభ్యర్థుల నికరజాబితా యీనెల 6వ తేదీన ప్రకటించబడును.

ఎస్టేట్లుగా పరిగణింపబడే ఈనాం గ్రామాలు

మద్రాసు, ఆగస్టు 6. జమీందారీ రద్దు చట్టాన్ని అనుసరించి ఎస్టేట్లుగా పరిగణింపబడే ఈనాం గ్రామాల మొదటి జట్టును తాము తీసుకొనున్నట్లు త్వరలో మద్రాసు ప్రభుత్వం వారు ప్రకటన చేయనున్నారు ఈ జట్టులో వెయ్యి ఈనాంగ్రామాలు ఉంటాయని తెలుస

ఒరిస్సాలో తెలుగు విద్యార్థుల ఇక్కట్లు

ప్రభుత్వ ఉత్తర్వులపట్ల బరంపురం ఆంధ్రుల నిరసన

బరంపురం, ఆగస్టు 2 1949 ఆగస్టులో ఢిల్లీలో జరిగిన విద్యాశాఖా మంత్రుల సభలో జరిగిన తీర్మానం ప్రకారం, ఒరిస్సా ప్రభుత్వం తెలుగువిద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట బోధనాభాష తెలుగు నిర్ణయించింది కాని మెట్రిక్యులేషన్ పరీక్షలు పాడ చేసి ఉత్కళ విశ్వవిద్యాలయాధికారులు వారు, పరీక్షాపత్రాలకు జవాబులు ఇంగ్లీషులోగాని, ఒరియాలోగాని వ్రాసియివ్వాలని, 1951 మార్చి వరకు తామిచ్చిన సౌకర్యం, 1952 లో తీసివేయబడినదని, ప్రకటించారు. బోధనాభాష తెలుగైనా, పరీక్షాభాష ఇంగ్లీషుగాని, ఒరియాగాని అయితే విద్యార్థులకు యిబ్బందని, యీలాంటి ఉత్తర్వులు అన్యాయమని, నిన్న ఆంధ్రభాషాభివర్ధనీ సమాజం హాలులో యిచ్చట ఆంధ్రులు ఒకసభచేసి తీర్మానాలు చేశారు. సభకు ఎ. వి. సుబ్బారావుగారు అధ్యక్షతవహించారు. శ్రీ సోంపల్లి సీతారామయ్య, ఎం. వి. రమణరావు, మరువాడ సీతారామస్వామిగార్లు సభలో ప్రసంగించారు.

విద్యార్థి నాయకుల విడుదల

కటక్, ఆగస్టు 5 ఇక్కడి సభలు, సమావేశము, వ్యూహరేగింపులపై జూలై 19 నుండి అమలులోవున్న నిషేధపుటాజ్ఞను జిల్లా మేజిస్ట్రేటుగారు నేడు రద్దుచేశారు. లోగడ ఆ రెండ్రోజుల (విద్యార్థిసంఘ) కార్యావరణ సంఘాధ్యక్షుడు, మరి ముగ్గురు విద్యార్థినాయకులనుకూడా విడుదలచేశారు.



ప్రపంచ ప్రసిద్ధిచెందిన జర్మన్ తయారి "డ్యూట్జు" డీసెల్ ఇంజన్లు

టైప్ HU 10 – 10 హెచ్.పి. 1500 RPM
80 హెచ్.పి. – 600 RPM
105 హెచ్.పి. – 600 RPM
310 హెచ్.పి. – 600 RPM
స్థానుండి వెంటనే డెలివరీ యివ్వబడును.

హిందూస్తాన్ ఎలెక్ట్రిక్ కం.లి.
52-B, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1
Tel: UDYOG, Madras.
ఆఫీసులు: బొంబాయి-కలకత్తా-ఢిల్లీ-నాగపూర్.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్
అడ్మిరి ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్
ఒ. పి. నెం. 118 ఆఫ్ 1951
1913 ఇండియన్ కంపెనీస్ ఆక్టు VII
విషయములోను,
లిక్విడేషనులో వున్న శ్రీ వేంకటేశ్వర పేపర్ & స్టాళ్ బోర్డు మిల్సు లిమిటెడ్, తిరుపతి, విషయములోను, పిటిషనరు: రాం కాయ్ లిమిటెడ్. రెస్పాండెంటు శ్రీ వేంకటేశ్వర్ పేపర్ అండ్ స్టాళ్ బోర్డు మిల్సు లిమిటెడ్, తిరుపతి

పై కంపెనీ క్రెడిటరయిన శ్రీ రాం కాయ్ లిమిటెడ్ పిటిషను మీద 25-7-1951 తేదీన పై విషయములో మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్ గావించిన వుత్తరువులో కంపెనీ వైండింగ్ అప్ చేయబడవలె నని ఉత్తరవు చేయబడి చిత్తూరులో అడ్వకేటుఅయిన శ్రీ టి. సుబ్రహ్మణ్యస్వామి నాయుడుగారు ఆఫీషియల్ లిక్విడేటరుగా నియమింపబడెను

ఎస్. రాజగోపాలఅయ్యంగార్
కె. సౌందరరాజన్,
పిటిషనరు కౌన్సెల్,
25, లా-ఛేంబర్సు, హైకోర్టు,
30-7-51. మద్రాసు

ధాతువర్ధని

ఉత్కృష్టమునకు బ్రతి స్తమైనది. కాళ్లనొప్పులు, బలహీనత, గుండెదడ, మేహము, నిస్త్రాణ, అతిమూత్రం మొదలగు వాటిని ఇంద్రియమును వృద్ధినరచి అధికవంటిగల శక్తినిచ్చును వీసా రు 4-12.
వైద్య రూపసుంట సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసన్ హౌస్
వికింగ్ హోంపేట - విజయవాడ 2
(లక్ష్మీ బాకీ సు వద)

ఆంధ్రరాష్ట్ర సత్వర స్థాపనకు తగిన చర్యలు

ఎన్నికలలోగానే జరపాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి: ఆంధ్రమహాసభ కార్యవర్గ తీర్మానం

మదరాసు, ఆగస్టు 6. ఆంధ్రమహాసభ కార్యవర్గము నిన్న శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను సమావేశమై జనరల్ ఎన్నికల్లోగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి గాను సరిహద్దు నిర్ణయ సంఘాన్ని వేయాలనీ, సాధ్యమైనంత త్వరలో అందుకు సంబంధించిన ప్రజల అభిప్రాయాలను తెలుసుకొనుటకు తగుచర్యలు తీసుకోవాలనీ కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఇండియన్ రిపబ్లిక్ కార్యాలయములో జరిగిన సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. కృష్ణయ్యచౌదరిగారు, కార్యదర్శి జి. వి. పున్నయ్యశాస్త్రి, సహాయ కార్యదర్శి యం. రామమూర్తి, గుంటూరు పరసింహారావు యం. యల్. ఎ. డా॥ పి. యస్. రామచంద్రరావు యం. యల్. ఎ. కె. అప్పారావు, జి. నీరీక్షణరావు, టి. వి. రాఘవాచారి, శ్రీమతి ఈ. రత్నమాంబగార్లు, ప్రత్యేకాహ్వానంపై టి. జాలయ్యగార్లు హాజరయ్యారు.

ప్రారంభంలో శ్రీయుతులు న్యాపతి నారాయణమూర్తి, డా॥ చిలుకూరి నారాయణరావు, పి. అదినారాయణశాస్త్రి, యం. వెంకటకర్త వి. సూర్యనారాయణరావుపంతులుగార్ల మరణానికి చింతిస్తూ వారికుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భమున వేసిన తీర్మానంలో "ప్రజల ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికి భాషాప్రయుక్త రాష్ట్రముల నిర్మాణము, అందులో ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అవశ్యకమని. అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో భాషాప్రయుక్త రాష్ట్రముల సందర్భమున వాడిన భాష అస్పష్టంగాను, అత్యస్తిగాను వుండుటయే కాక వచ్చే ఎన్నికల్లో దక్షిణాదివారు, వల్లిమ భారత దేశంలో వుండే ప్రజలు కాంగ్రెసుకు బలపరచేందుకు సుముఖంగా లేరని కూడా కమిటీ స్పష్టం తీర్మానంలో పేర్కొన్నారు.

పరిహద్దులు, ఆస్తి అప్పుల విషయంలో అంగీకార యోగ్యమైన సూత్రాలను నిర్ణయించుటకు వివిధ రాష్ట్రాల ప్రతినిధులను ఒకచోట చేర్చుటకు జరిగిన ప్రయత్నము మన కమిటీవారు అభినందించారు.

ఆగస్టు 15 లోగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడవ మొదల విరసవ్రతం పూనుటకు నిశ్చయించుకున్న స్వామి సీతారాంగారి తీర్మానంపట్ల కమిటీవారు ఆందోళనపడెంది స్వామిజీ అటువంటి తీవ్రచర్య తీసుకొనవలసరంలేకుండా చర్య తీసుకోవాలని ఇండియా ప్రభుత్వానికి విన్నపాలు పంపాలని ప్రజానీకాన్ని కమిటీవారు కోరారు.

ఆంధ్ర ప్రాజక్టులు, ఖనిజ సంపద, విద్యా సౌకర్యాలు మొదలగు వానిని గూర్చి పరిశీలించి నివేదిక తయారు చేయుటకు శ్రీ పి. వి. కృష్ణయ్య చౌదరిగారి ఆధ్యక్షతతో త్రిసభ్య ఒక కమిటీ సంఘాన్ని ఏర్పాటుచేశారు రిటైర్డు ఇంజినీరు శ్రీ లక్ష్మీనారాయణరావు, రిటైర్డు ఆహార కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు డా॥ డి. యస్. రామచంద్రరావు యం. యల్. ఎ. శ్రీ దిరి ఆనందరావు, శ్రీ సీతారాం, కె. అప్పారావు జి. తిమ్మప్పచెట్టి జి. హరిసర్వోత్తమరావు (అధ్యక్షుడు) శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి (కార్యదర్శి) గార్లను సభ్యులుగ నియమించారు.

ఆంధ్ర, తమిళ, కర్నాటక, కేరళ మహారాష్ట్ర ప్రాంతాలలో భాషాప్రయుక్త రాష్ట్రవాదులతో పరిచయం చేసుకొని ఈ కార్యక్రమమును సమన్వయం చేసే ఉద్దేశ్యంతో కార్యవర్గంవారు ఆరుగురు సభ్యులతో ఒక పోహార్ది సంఘాన్ని ఏర్పాటు చేశారు వీరు రంగూన్ కూడా వెళ్ళి అక్కడి ఆంధ్రుల అభిప్రాయాలను, అభిప్రాయాలను తెలుసుకొనెదరు.

సమావేశానంతరం శ్రీ కె. అప్పారావుగారు ఆంధ్రమహాసభ కార్యవర్గ సభ్యులకు అల్పాహారవిందు చేశారు

వెంగుర్లలో అఖిల భారత సమావేశంలో ఆంధ్రరాష్ట్రం గూర్చి ప్రస్తావన వచ్చినప్పుడు ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ ఇచ్చిన నిదుత్సాహకరమైన జవాబు ఆంధ్రులలో అతృప్తిని కలుగ చేసిందని శ్రీ జి. హరిసర్వోత్తమరావుగారు విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు ఆంధ్రుల జన్మహక్కును కాదనటం పండిట్ నెహ్రూ ఉద్దేశ్యం కాదనితలుస్తాను జన్మసిద్ధమైన హక్కుకు భంగం కలుగదని పండిట్ నెహ్రూ ఆంధ్రులకు హామీ ఇవ్వాలనీ శ్రీ హరిసర్వోత్తమరావుగారు విజ్ఞప్తి చేశారు

ఆంధ్రులకు హెచ్చరిక

విజయవాడ, ఆగస్టు 8:

హెచ్. నారాయణరావు, ఎర్నేని సుబ్రహ్మణ్యం, డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, ఎస్. జి. రంగా, భారతీదేవి, ఉప్పల లక్ష్మీనారాయణ, మల్లెల శివరామమూర్తిగార్లు మరి 17 మంది సంతకాలు చేసిన ప్రకటనలో దిగువ విధంగా పేర్కొనబడింది

"ఆంధ్రరాష్ట్రనిర్మాణానికై ఆంధ్రులు 1911 నుండి కృషిచేస్తున్నా యిప్పటి కాంగ్రెసునాయకులు, కేంద్రప్రభుత్వ నేతలు పలిబుచ్చే అభిప్రాయాలనుబట్టి చూస్తే ఆంధ్రరాష్ట్ర విభజన యిప్పట్లో జరుగుతుందనే ఆశలేదు ఆంధ్రోద్యమము ప్రారంభంనుండి స్వామి సీతారాంగారికి యీ వుద్యమంతో సంబంధమున్నది 3-10-51 న ఆంధ్రరాష్ట్రం నిర్మిస్తామనే హామీ ప్రభుత్వం యీ 15 లోగా యీయకపోతే 16 నుండి స్వామిజీ ప్రయోపవేశం చేస్తానని దీక్షవహించారు స్వామిజీ చేయబోయే యీ ఆత్మబలిదానంపట్ల ఆంధ్రులు వహించవలసిన బాధ్యతలు గుర్తెరిగి, గ్రామ గ్రామాలలో, వాడ వాడలలో ఆంధ్రులు సభలు జరిపి ఆంధ్రరాష్ట్రాన్ని వెంటనే స్థాపించమని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్మానాలుచేసి, వాటిని భారత అధ్యక్షుడు, కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధానిగార్లకు తంతి మూలంగా తెలియచేయాలి"

భాషారాష్ట్రాలు: ప్రజాపార్టీ ప్రకాశంగారి అభిప్రాయం

మద్రాసు, ఆగస్టు 6 "ఎల్లాంటి మనహాయింపులూ, చరతులూ పెట్టకుండా ఎల్లాంటి ఆలస్యలేకుండా భాషారాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి ప్రజాపార్టీ తీర్మానించిందనీ ఆంధ్ర ప్రజాపార్టీ నాయకులు టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధి దర్శింపగా చెప్పారు ప్రకాశంగారు నిన్న సాయంత్రం ఢిల్లీ నుంచి మద్రాసు వచ్చారు కంట్రోళ్లు రద్దునుగూర్చి, భాషారాష్ట్రాలను గూర్చి పొకల్యంగా చర్చించే తీర్మానాలు జరిగినవనీ, అందువల్ల పరస్పర వ్యాఖ్య అవసరమనీ ప్రకాశంగారు అన్నారు.

కంట్రోళ్లు రద్దుచేయాలనీ, రాష్ట్రప్రజాపార్టీలకు పాధ్యమైనంత స్వేచ్ఛ ఇవ్వాలనీ ప్రజాపార్టీలోకి వస్తారని ఆశిస్తున్నారా అని అడిగగా రంగారావుగారి సంగతి తమకు తెలియదని ప్రకాశంగారన్నారు.

కృష్ణానదీజలాలవినియోగం ప్రాంతీయ ప్రజల హక్కుల రక్షణ

నగర సమావేశంలో ప్రత్యేక సంఘ స్థాపన

మదరాసు, ఆగస్టు 6: నిన్న సాయంత్రం మైలాపూర్ రసికా హాలులో ఆంధ్రప్రముఖులు సమావేశమై "కృష్ణా తీరవాసుల సంక్షేమ సంఘం" అను పేర ఒక సంఘమును ఏర్పాటు చేశారు సమావేశానికి శ్రీ చల్లపల్లి జమీందారుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ పర్వతనేని బ్రహ్మయ్యగారు సమావేశ ఉద్దేశ్యాలను వివరపరచి తరువాత కృష్ణా రిజర్వాయరు ప్రాజక్టుకొరకు నిరంతరం కృషిచేస్తూవున్న శ్రీ మోటూరు సత్యనారాయణగారు ఆ ప్రాజక్టు పుట్టుపూర్వోత్తరాలు, ప్రయోజనాలనుగురించి సవిస్తరంగా తెలియజేశారు శ్రీ కె. వి. పోమయ్యనాయుడు, డా॥ టి. యస్. శాస్త్రి, డి. చందయ్య మొదలయినవారు ప్రాజక్టు అవశ్యకతగూర్చి ప్రసంగించారు

"కృష్ణానదీ జలాలకై శుక్తార్థులైన కృష్ణానదీ తీరవాసుల హక్కులను కాపాడుటకొరకునూ తీరంలో నివసించే ప్రజలకు వ్యవసాయమునకు కావలసిన నీటి పారుదలవిషయమై తగిన సలహాసదుపాయాలను చేసేఉద్దేశ్యానికై "కృష్ణా తీరవాసుల సంక్షేమ సంఘం" అను ఒక సంస్థను స్థాపించుటకు నిశ్చయించడమైనది" అనుతీర్మానమును ఏకగ్రీవంగా ఆమోదించారు

ఈ సంఘానికి ఈ క్రిందివారిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ చిల్లపల్లి రాజాగారు, ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. లక్ష్మీనారాయణపంతులుగారు, శ్రీ మూలకొండారెడ్డి, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి యం. యల్. ఎ. శ్రీ మోటూరు సత్యనారాయణ యం. పి. గార్లు కార్యదర్శి: శ్రీ కె. వి. పోమయ్యనాయుడుగారు కోశాధిపతి శ్రీ పర్వతనేని బ్రహ్మయ్యగారు, సభ్యులు - శ్రీయుతులు కొంతి రామమూర్తిపంతులు, వి. రామకృష్ణా, వి. సుబ్బారెడ్డి యన్ రంగారెడ్డి యం. యల్. పి. కె. కోటిరెడ్డి యం. యల్. ఎ. బార్ల వెంకటేశ్వరరావు, వి. పెరుమాళ్లనాయుడు యం. యల్. ఎ, మంతెన వెంకట్రాజు యం. యల్. ఎ. కె. వి. రమణయ్యనాయుడు, యన్. జి. రంగా, కె. వెంకటరామానాయుడు, గోగినేని వెంకటసుబ్బానాయుడు, ముక్త్యాల కనకరాజా, యన్. వి. రామకృష్ణారెడ్డి, కర్నూలు టి. యస్. శాస్త్రి, డి. చెంచయ్య, మహాదేవ టాగోరు, పి. వి. కృష్ణయ్యచౌదరి, కె. రామకృష్ణప్రసాద్, పి. సోమసుందరం, వి. లక్ష్మీనారాయణ, కొపరాజు సూర్యనారాయణ, కొత్త రఘురామయ్యగార్లు.

ఈ సంఘమును రిజిస్టరుచేసి కావలసిన వ్యయమునకై లక్షరూపాయల ధనమును సేకరించుటకు కూడా నిశ్చయించారు

సమావేశంలో ఇంకా ఈ క్రింది తీర్మానాలు కూడా చేయబడ్డాయి

(1) మదరాసు హైదరాబాద్ ప్రభుత్వాల ఆలోచనలక్రిందనున్న కృష్ణానదీ జలాశయాల ప్రణాళికను పరిశీలించి ఈ తీరవాసులకు అధికతనుగా ఉపయోగపడేలాగున జలాశయ నిర్మాణాలనుగూర్చి మదరాసు హైదరాబాద్ కేంద్రప్రభుత్వాలకు నివేదికలను తయారుచేయుటకై ఒక ఉపసంఘమును నియమించుటకు కమిటీకి అధికార మివ్వడమైంది.

(2) నదీవ్యాలీ ఎల్లలను నిశ్చయించునప్పుడు ఈ ఎల్లలలో నివసించే ప్రజలకున్న హక్కులనుగూర్చి ఈ దేశంలోనూ, ఇతర దేశాలలోనూ ఇదివరకు ఏర్పడిన రికార్డులను, నిర్ణయాలను పరిశోధించి ఒక రిపోర్టు తయారు చేయవలసిందిగా ఈ క్రిందివారిని కోరడమైంది:

(1) శ్రీ పప్పు పోమసుందరంగారు, (2) శ్రీ కె. రఘురామయ్యగారు, (3) శ్రీ కొపరాజు సూర్యనారాయణగారు, (4) శ్రీ భాగవతుల లక్ష్మీనారాయణగారు

(3) మదరాసు ప్రభుత్వం చేత తయారుచేయబడి గత 40 సంవత్సరాల నుండి అమలులో పెట్టబడిన "కృష్ణా రిజర్వాయరు స్కీము" మదరాసు ప్రభుత్వంవారు కేంద్రప్రభుత్వంవారు అంగీకరించేట్లుగా తగిన నివేదికలను తయారుచేయుటకునూ, అవసరమైతే రాయబారములు పంపుటకు ఏర్పాటు చేయుటకునూ ఈ సంఘంవారికి అధికార మివ్వడమైనది.

ప్రభుత్వం కోరిక కొట్టివేత

సుప్రీంకోర్టుకు వెళ్లడానికి అనుమతి నిరాకరణ

హైదరాబాదు, ఆగస్టు 6 పోలుల్లా ఖాన్ హత్యకేసులో కౌశీంరజ్వీ, సయ్యద్ మాసిక్ రజాల—విడుదలపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవడానికై హైదరాబాదు ప్రభుత్వం అనుమతికోరగా పదకు కోరికను హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి వారు నేడు నిరాకరించారు అప్పీలుకు అనుమతి యివ్వడానికి తగినకారణం కనుపించదని న్యాయమూర్తులు తీర్మానించారు

పోలీస్ ఉన్నతోద్యోగులపర్యటనముగింపు

హైదరాబాదు, ఆగస్టు 5 బి. యస్. మల్లిక్‌గారి నాయకత్వపు కల్లోలిత తెలంగాణా పర్యటనకు వెళ్ళియుండిన వివిధ రాష్ట్రాల పోలీసు అధికారులు అమలొన్న రీతిగా నెయ్యి పైళ్ళ పర్యటన ముగించుకొని యివాళ పాయంత్రం ఇక్కడికి తిరిగి వచ్చారు ఈ పర్యటనలో వారు అక్కడక్కడా కాపలా ఉండిన తమ తమ రాష్ట్రాల తాలూకు పోలీసు దళాల పనిపాటలనూ, వారి యోగక్షేమాలనూ పరిశీలించి వచ్చారు కమ్యూనిస్టు దుండగాలను అరికట్టడానికి హైదరాబాదు ప్రభుత్వం అవలంబించిన వివిధ పద్ధతులను కూడా పరిశీలించారు. తమ తమ రాష్ట్రాల పోలీసు దళాల పనిపాటలకు, ఈ అధికారులందరూ చాలా సంతోషించారు పిరందరూ రేపిక్కడి సమావేశమై చాలా విషయాలు చర్చింపదలచుకున్నారు తమతమ దళాలను ఇంటికి రప్పించుకోవడానికి ఆయా రాష్ట్రాలవారు అడుగా పడుకున్నందున వారి విన్నపాలకు పంపించే విషయం కూడా రేపటి సమావేశంలో చర్చకు రావచ్చు.

వరంగల్లులో ఒకపూట

వరంగల్లు ఆగస్టు 6. తెలంగాణా పర్యటనకు బయలుదేరిన పోలీసు పెద్దలందరూ కార్యక్రమవశాత్తూ ఇక్కడికి వచ్చారు. జిల్లా అధికారులువారిని యథావిధిగా ఆదరించారు పోలీసు పెద్దలు జిల్లా పోలీసు ప్రధాన కార్యస్థానాన్ని తనిఖీచేశారు పోలీసువారి గౌరవాభివందన నిమ్నాపాన్ని స్వీకరించారు సర్వంపేట సమీపంలో వెనుకటి కలెక్టరు పరిపాలనప్పుడు గారు కట్టించినఅశోకవనము, వల్లభభోయి పనకులను వెళ్ళి చూచివచ్చారు (స్వ వి)

ఇప్పామనీ ప్రజాపార్టీ తీర్మానించి పండువ రంగారావు ప్రజాపార్టీలోకి వస్తారని ఆశిస్తున్నారా అని అడిగగా రంగారావుగారి సంగతి తమకు తెలియదని ప్రకాశంగారన్నారు.

శ్రీమతి ఆచంట రుక్మిణి లక్ష్మీపతి మృతి

మద్రాసు ప్రభుత్వ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి

మద్రాసు, ఆగస్టు 6 మదరాసు ప్రభుత్వంలో ఆరోగ్యశాఖా మంత్రిగా పనిచేసిన శ్రీమతి ఆచంట రుక్మిణీ లక్ష్మీపతిగారు నేటి ఉదయం ఇక్కడి మరణించారు. ఆమె వయస్సు 60 సంవత్సరాలు.

ఈమె ప్రసిద్ధ వైద్యుడు డా॥ ఆచంట లక్ష్మీపతిగారి భార్య

1935 లో కాంగ్రెసు అభ్యర్థిగా మద్రాసు కౌన్సిలుకి ఎన్నికయ్యారు. 1937 లో మళ్లీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు, 1937 నుంచి 39 వరకూ అసెంబ్లీ డిప్యూటీ స్పీకరుగా పనిచేశారు 1945 లో మళ్లీ అసెంబ్లీ సభ్యురాలు గా ఎన్నికయ్యారు, 1946-47 లో ప్రకాశంగారి మంత్రివర్గంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు మద్రాసులో మంత్రి పదవిని నిర్వహించిన ప్రథమ స్త్రీ ఈవిడే

మొదటినుంచీ కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొని అనేకసార్లు జైలుకు కూడా వెళ్లారు. తమిళనాడు కాంగ్రెసు కమిటీలోనూ, మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటులోనూ, మద్రాసు కార్పొరేషన్‌లోనూ సభ్యులుగా కూడా ఉన్నారు.

సర్వాపల్లిపై నిశిరాత్రి దుండగుల దాడి

గ్రామస్థుల సాహసంతో ఒకని పట్టివేత

నిజాంబాదు, ఆగస్టు 6 నల్గొండ జిల్లా, సర్వాపల్లి మీద రాత్రి ఒక సాయుధ దుండగుల జట్టు దాడి చేసింది కాని, గ్రామస్థులు పలువురు పోగై ఆ దుండగులను అటకాయించారు.

దుండగులు మరి విధిలేక కాళ్లకు బుద్ధి చెప్పబోచ్చారు. పాలాల్లోకి పరుగులు తీశారు అప్పటికే గ్రామస్థులు వారివెంట బడ్డారు. దుండగుల్లో ఒకరిని పట్టుకొన్నారు.

ఈలోపల, తప్పించుకు పారిపోయిన ఆ మిగిలిన దుండగులు వెంటబడిన గ్రామస్థులమీద తుపాకులు పేల్చారు. ఆ కాల్పులలో గ్రామస్థుల్లో ఒకడు గాయపడ్డాడు. మొత్తం మీద దుండగులు మూడు రౌండ్లు కాల్పులు జరిగించారు. గాయపడిన వారు దరిమిలాను చచ్చిపోయారు.

తప్పించుకు పారిపోయిన ఆ దుండగులను పట్టుకోవడానికీ, దుండగులను వెంటబడి తరిమి ఒకణ్ణి పట్టి పెడి పగ్రామస్థులకు బహుమాన మివ్వడానికి హైదరాబాదు ప్రభుత్వంవారు చర్యగైకొంటున్నారు.

రేడియో

ఆగస్టు 8 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు(ఎ) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు ప్రసంగములోని పరస్పుల మానవసరోవరము ప్రసంగం వి రామదాస్ ఆహారపు విలువలు పిండిదార్థములు వైద్యుని ప్రసంగం పాఠశాల దినచర్య 1 మద్రాసు (ఎ) వరె 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (ఎ) వరె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వాయువులు కొన్నువాయువు ప్రసంగం డి సుందర రామారావు హిందీ పాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు లిపి రచనారీతులు ఆరబ్బీలిపి ప్రసంగం పాపెకలు కథలు కాగల కార్యం గందర్వులే తీర్చారు ప్రసంగం వంగికపాఠము

సా॥ 5 30 కంఠంపాటి అక్కాజీరావు వీణ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనల వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామసుల కార్యక్రమం మనవసీ పెంపద శోటలో వకటల ప్రసంగం జానపదగేయము విశేషాలు ప్రకటనల తరువాత వాతావరణము 7 తెలుగున వా॥7 15 గ్రామసుల కార్యక్రమం పంచదశి శృంగార నైషధము పురాణ కాలక్షేపం 7-30 సంగీత కీర్తన 7-45 మదరాసు (ఎ) వరె 8 సింగరాజు మార్కండేయరాజు 8 20 కంఠంపాటి అక్కాజీరావు వీణ 8 40 సింగరాజు మార్కండేయరాజు 9 ఆంగ్లమున వా॥ 9-15 శ్రోతలు కోరినపాటలు (ఎ) 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతము 7 36 కి ఎన్ దండపాణి వీణ 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మార్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి తమిళమున 1 30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఓలం సంగీతం (ఎ) పి. నాగయ్య కృష్ణవేణి విద్యుల 2 10 (ఎ) వరె 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (ఎ)

సా॥ 5 30 ఎ. ఆర్ అలీరజా పొరంగి 6 ఆంగ్లమున వా॥ 6 10 పాథిక ప్రకటనల వాతావరణము 6 20 ఇందిరా పార్థసారథి 7 గీత మంజరి (ఎ) ఇదయగీతం ప్రవన్న స్ట్రీట్ సింగర్ జి.రగన 7-30 అంతరసమ్మేళనము 7-45 తమిళమున ప్రసంగం 8 వి. పద్మిని వి హేమమాలిని 8-30 టి. వి. విశ్వనాథన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 ఆంగ్లమున ప్రసంగం 9 30 (ఎ) వరె 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి. వి. శాస్త్రయ్యంగార్ (ఎ) 7-30(ఎ) వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు ప్రసంగములోని పరస్పుల మానవసరోవరము ప్రసంగం వి రామదాస్ ఆహారపు విలువలు పిండిదార్థములు వైద్యుని ప్రసంగం పాఠశాల దినచర్య 1 గీతమాలిక (ఎ) 1-30 (ఎ) వరె 1.40 పిలంసంగీతం (ఎ) ఎం ఎస్ వరోజిని కె ఆర్ రామస్వామి మామేష 1-50 తెలుగున వా॥ 2 గోలువాద్యం విలయ విద్వాంసులు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు వాయువు కొన్నువాయువు ప్రసంగం డి సుందరరామారావు హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు లిపిరచనా రీతులు అరబ్బీలిపి ప్రసంగం పాపెకలు కథలు కాగలకార్యం గందర్వులే తీర్చారు ప్రసంగం

సా॥ 5 30 (ఎ) వరె 6 20 పాయం సంగీతం (ఎ) 6-30 గ్రామసుల కార్యక్రమం మనవసిసెంపద శోటల్లో వకటల ప్రసంగం జానపదగేయము విశేషాలు ప్రకటనల తరువాత వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం పంచదశి శృంగార నైషధము పురాణకాలక్షేపం 7.30 (ఎ) వరె 7.45 వాలగేండ్ల స్వాతంత్ర్యము సింహావలోకనము కొమరాడి గోపాలరెడ్డి 8 పిరిన్ వర్మాజ్ నాటక కవన పి గణపతిశాస్త్రి 9 (ఎ) వరె 9 30 టి ఆర్ వి రామచంద్ర క్లారినెట్ 10 శాస్త్రీయ సంగీతం (ఎ) 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగున హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7.20 పి. చెల్లప్ప 7 50 కుమారి ప్రభావతి ముషారస్ 8 ఆంగ్లమున వా॥ 8-15 శాస్త్రీయసంగీతం శంకరశాస్త్రి 8-25 గీత పొవాన ఛలోపాధ్యాయ 8 35 ఎఎర్ శ్రీ కిషన్ 8-50 సమయోచితగీతాలు ప్రభావతి ముషారస్.

మ॥ 12-30 మణిరత్న గీత (ఎ) డా॥ రే(ఎ) 1-10 కథనం (ఎ) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 చిత్రాల వి భాగయ్య (ఎ) 1 50 తెలుగున వా॥

సా॥ 5-30 హిందీలో పిల్లల కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 పాథిక ప్రకటనల 6-20 గీత కథా మాధవాలలో పాథ్యాయ 6-35 ఛయాగీ శంకరలాల్ 6-45 ప్రహ్లాదచరిత్ర పురాణ కాలక్షేపం గోలువాద్యం (ఎ) 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ ప్రకాశస్వామ్యం మాదిపాటి యావరం పిరోరంగ కవిత ప్రసంగం విశేషాలు మార్కెట్‌ధరల వాతావరణము 8-15 హైద్రాబాద్ కథ నాడు అంగ్లమున ప్రసంగం 3-30 అంగ్లమున కార్యక్రమం 8-40 వి రామసంగీతం (ఎ) 8-45 సంస్కృత కార్యక్రమం ప్రవహణ పివరయం భూదానపు మృదు కవితమ అనువరణ కె వి వరదాచార్యులు 9 ఆంగ్లమున వా॥9 15 హిందీలో వా॥ 9 30 హనుమత్ అంతా ఉర్దూ నాటక కవన ఎక్కిర్‌ఖాన్ 10 శాస్త్రీయ సంగీతం ప్రభావతి ముషారస్ 10-15 ముగింపు

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 6

బంగారు-వెండి వేలబంధ్యాన్నం 1 గంటకు సరకు 1 కి ఎత్తైనపొన్ను పేర్కొనాలుగా సవరు 78 4 0 పెట్టుబంగారు తులం 114 12 0 మూస బంగారు 112 8 0 పిడుపెండి తులం 100 8 (కొత్త) 190 0 0 వెండి తులం 1-8 1-15 0

వేరుశెనగ: (531 కొ 1-8 ఎక్సుపోస్టా గిడ్డంగుల మెడిన్ పేర్కొనాలుగా సవరు) కదరి రు 185 0-0

వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ టిన్ 3% రామనాథ్ (500 కొ) రు 370-0-0

బొంగాళదుంప (37½ కొనుల గల తట్టా) ఒకటి-

క్వింటాల్ (ఎక్స

కార్బైడ్

గాస్ లాంతర్లు

కొత్తలాంతర్లు. దరలు తగ్గించబడినవి 10 నంబరు గ్యారంటీ గవర్నమెంటు ఆఫీసులతో ఆ ప్రాంతాలకు కాకినాడ నుంచి ప్రకాశం జిల్లా పైన పెట్టుకున్నవి. ఇప్పుడు ఆర్డరు ఇవ్వండి అంత తక్కువ ధరకును అందరపోట్టు తొరకవు. ఒకటి రు 18/- లు పోస్టేజిమగలుపుకొని రు 5/- లు మూరుపాకాలు తర్వాత ఒకటి రు. 34/- లు

STANDARD W. COMPANY
Post Box 288, Calcutta 1.

రేడియోలు

డ్రై బ్యాటరీ ఏసి/డిసి- 7-వాల్వు ఆల్ సిలికాన్ సైజు కలిగిన, 8 బ్యాండ్ ఆల్ వరల్డు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, కొత్త స్టాకులు వున్నవి శీఘ్ర. ధరల జాబితా ఖరీదు రు 5వ/-లు అమ్మకం ధర రు 298/- వివరాలకు వెలిగాయిత్వండి Manocha Ltd. 61, The Mall, Lucknow.

దక్షిణ రైల్వే.

టేకు, తదితర కలపలు, కొక్కలు

వంకలు తూ రైల్వే బ్రాడ్‌గేజ్ విస్తరంలోని ఏరియాకు (బ్రాంచీలతో సహా) మద్రాసునుండి కాకినాడ. మద్రాసునుండి కాయచూరు, మద్రాసునుండి బెంగుళూరు సిటీ) మీటర్‌గేజ్ విస్తరంలోని ఏరియాకు (గుంతకల్లునుండి కొత్తపేట, కాట్పాడి నుండి గూడూరు, పాకాలనుండి ధర్మవరం) వస్తువులు చేయుటకు వీలు వేసిన పెండర్లు 21-8-51 మంగళవారము వరకు 12 గంటల వరకు మద్రాసులోని సదరన్ రైల్వే చీఫ్ యింజనీరుగారిచే తీసుకొనబడును

పెండర్లు నిర్ణీత ఫారములో వంపవలెను పెండరు ఫారం ఖరీదు రు 10/- (పది రూపాయలు) మద్రాసు కి, సదరన్ రైల్వే. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు చెల్లించి పదవ రశీదును చూపించి చీఫ్ యింజనీరునుండి పెండరు ఫారములను పొందవచ్చును పెండరు ఖరీదు తీసివేసిన పెండర్లు 21-8-51 సోమవారము మ 3 గంటల వరకు జారీ చేయబడును

పెండర్లు కమాపెండర్లతోపాటు ఒరిజినలులో యిరాకంటాక్టు క్లియరెన్సు సర్టిఫికెటు నమవవలసినదిగా కోరబడుచున్నారు

మద్రాసు కి, సదరన్ రైల్వే. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు ముందుగా రు 2,000/-లు తరావతు పొమ్ము చెల్లించవలెను

తక్కువ పెండరుమగాని మరి యే పెండరు మగాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ యింజనీరుకు లేదు

మదనకామేశ్వర లేహ్యం

ఇది మేహములు, వికాంక్ష, నిస్సత్తువ, శుక్లస్వప్నము, అతిమూత్రము, మొదలగు వాటిని అణచి, మంచి బలమును వీర్యవంతత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు వాడిన 20 తులముల డబ్బీ రు 2 పోస్టేజి ప్రత్యేకము

పి సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేద వైద్యశాల, పెరిదేవి,
(నెల్లూరుజిల్లా)

Gtd SWISS
WATCHES
New designs New Import
Limited Stock EACH GTD. 5 YRS

37/-

No 20 Size 7½
5 Jewels Rolled Gold... 37/
7 Jewels Chrome... 36/
15 Jewels Rolled Gold 50/-

33/-

No 21 Size 7½
Bright Chrome case 33/

20/-

Nq 22 Size 13
Bright Chrome Case 20/-
,, with Centre Second... 23/-

23/-

No 23 Size 6½
Chrome Case..... 23/
Rolled Gold Case..... 27/
Postage Packing 1/8 extra

PRIMA WATCH CO.
POST BOX NO 983, CALCUTTA 1.

Edited Printed & Publeshid by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street Madras.

మధ్య ప్రదేశ్‌లో సారా రేషనింగు

మద్యపాన నిషేధ కమిటీ సూచనలు

నాగపూరు, ఆగస్టు 5: ఈ సంవత్సర ప్రారంభమున మధ్యప్రదేశ ప్రభుత్వంవారు నలుగురితో కూడిన మద్యపాన నిషేధకమిటీని యేర్పరిచారు. ఈ సంఘంవారి నివేదికను అమలుచేసే రెండవ రాష్ట్రములో మద్యాన్ని రేషన్ చేయడం జరుగుతుందని తెలుస్తున్నది. ఈ కమిటీ నివేదిక చాలా రహస్యంగా వుంచబడింది బహుశా ఈ నివేదికలోని ముఖ్య విషయము మద్యమును రేషను చెయ్యడమని యూ. పి. వారికి తెలుస్తున్నది మద్యనిషేధంవల్ల ప్రభుత్వమువారికి వచ్చిన నష్టాన్ని తుడిచివేయడం మద్యపానం అంచిన కొన్ని ప్రదేశాలకి ప్రాముఖ్యం యివ్వడం ఈ పలలో ఉద్దేశ్యమని తెలుస్తున్నది

నిషేధమద్యం ప్రతికొలకిసారా నిషేధ మద్యాన్ని ఉపయోగించడానికి ఒక నిర్ణీత వయస్సు దాటినవారికి పర్మిటు యిస్తారు. పర్మిట్లు యివ్వడంలో వివక్షత చూపరు

దేశీయమద్యం: ప్రభుత్వంవారు దేశీయ మద్యం సప్లయిని, అమ్మకాన్ని కంట్రోలుచేస్తారు కల్లు సారా షాపులు యేర్పరుస్తారు ఇందువల్ల కంట్రాక్టర్లు, అధికంగా లాభాలుపొందేవారు అనవసరమవుతారు.

పర్మిటు రుసుములు యింకా నిర్ణయంకాలేదు బహుశా నిషేధ నిషేధ మద్యానికి పర్మిటు రుసుము సంవత్సరానికి 100-150 రూపాయిల మధ్య వుంటుందని, దేశీయ మద్యానికి 5 రూపాయలు వుంటుందని తెలుస్తున్నది.

కాశ్మీరుకు భారత ప్రభుత్వ సహాయం

ఆర్థిక కార్యదర్శితో కాశ్మీర్ మంత్రి సమాలోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 4. కాశ్మీరు అభివృద్ధి పథకాలకు భారత ప్రభుత్వం ద్రవ్యసహాయం చేసే అవకాశాన్ని గూర్చి తెలిసికోవడానికి కాశ్మీర్ ఆర్థిక శాఖ మంత్రి జి. ఎల్. డోగ్రా గారు నేడు భారత ప్రభుత్వ సంస్థానశాఖ కార్యదర్శితో సంభాషించారు డోగ్రాగారు బొంబాయిలో భారత ప్రభుత్వ ఆర్థికశాఖ మంత్రితోను, సంస్థానశాఖ మంత్రితోను మాట్లాడతారని అనుకుంటున్నారు కాశ్మీరు భారత ప్రభుత్వము నుండి యెంత సహాయం లభ్యమయ్యేదీ అప్పుడు తేలుతుంది. మంగళవారంనాడు శ్రీడోగ్రా గారు శ్రీనగరు తిరిగి వెళ్ళుతారు.

కాశ్మీర్ పరిషత్తు

ఎన్నికల సన్నాహం

శ్రీనగర్, ఆగస్టు 4: కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు నోటర్లపట్టికలు, ఖచితమైనవి యిప్పుడు ముద్రణలో వున్నవి నోటర్లపట్టికలను సవరించే అధికారులు 46 గురు నిర్విఘ్నంగా పనిచేసి లోపములను, అక్షేపణలను పరిష్కరించారు ఈ పట్టికలో 17 లక్షల పేర్లు వుంటవి నియోజకవర్గాల విభజనను ప్రకటించగానే ఈ నోటర్ల పట్టికలను ప్రచురిస్తారు లడక్ కాశ్మీరు రాష్ట్రాలలో నియోజకవర్గాల విభజన ఒకవారంలోను, జమ్మూరాష్ట్రంలో ఈ నెల మధ్యభాగంలోను పూర్తిఅవుతుంది ఎన్నికల నిబంధనలను యిప్పుడు తయారుచేస్తున్నారు ఒక్క జమ్మూ రాష్ట్రంలోతప్ప మరెచ్చటా కాశ్మీరు జాతీయసభ అభ్యర్థులకు తీవ్రమైన పోటీవుండదని తెలుస్తున్నది.

ఇండియాలో అభ్రకం ఉత్పత్తి

బొంబాయి, ఆగస్టు 4 భారతదేశం 1950-51 లో అంతకుముందు సంవత్సరం కంటే నూటికి 50 వంతులు ఎక్కువగా విదేశాలకు అభ్రకాన్ని ఎగుమతి చేసింది దామోదర్ లోయ కార్పొరేషన్ వారు బీహారులోని అభ్రకం గని ప్రాంతాలకు త్రింద నేడు విద్యుచ్ఛక్తి సప్లయిచేశారు అభ్రకం ఉత్పత్తి అవడానికిన్నీ ఎగుమతులు పెరగడానికిన్నీ ఇదే ప్రధాన కారణం అని తెలుస్తున్నది ఈ అభ్రకం ఎగుమతులమీద భారతదేశం ఏటా ఆ దేశాలతుల డాలర్లు సంపాదిస్తున్నది ఇండియానుంచి అభ్రకం ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాలలో అమెరికా మొట్టమొదటిది, తర్వాతి స్థానం బ్రిటన్‌దే. 1950-51 లో ఇండియా 9 65 కోట్ల రూ. అభ్రకంయెగుమతి చేసింది

మద్రాసు ట్రాంవే కార్మిక సంఘం దరఖాస్తు

బొంబాయి, ఆగస్టు 3 లో గడ మద్రాసు ట్రాంవే కార్మిక తగాదాలో మద్రాసు పారిశ్రామిక న్యాయస్థానం, మద్రాసుట్రాంవే కంపెనీ పనివారిలో 46 మందిని తిరిగి పనిలోకి తీసుకోవలసినదని ఇచ్చిన తీర్పును లేబర్ అపీల్ ట్రిబ్యునల్ రద్దుచేసి వేయవలసినదని ట్రాంవే కార్మిక సంఘం పెట్టుకొన్న దరఖాస్తునువిచారించుటకు బొంబాయి హైకోర్టు నేడు అంగీకరించినది.

ముస్లింలను తప్పు దారికిలాగే ప్రయత్నం

పశ్చిమబెంగాలు ముస్లిం నాయకుల హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 4: ఇదివరలో ముస్లిమ్‌లీగులో పక్షులుగా వుండిన కొందరు మతతత్వంపై ఆధారపడే రాజకీయాలను పునరుద్ధరించి ముస్లిమ్ జనసామాన్యాన్ని తప్పుత్రోవలో పెట్టుతున్నారనే ఆరోపణను పశ్చిమ బెంగాలు ముస్లిమ్‌నాయకులు 22 నేడు చేస్తున్నారు

ఈ నాయకులు సంయుక్తంగా చేసిన ప్రకటన ఇలా వున్నది: "పశ్చిమ బెంగాలు నందలి ముస్లిమ్ నియోజక వర్గాలలో యిటీవల జరిగిన పై ఎలెక్షన్లలో ఓడిపోయిన తరువాత ఈ మాజీ ముస్లిమ్ లీగర్లు రాజకీయ ఎన్నికలలో పోటీ చేయడానికి ఒక ప్రత్యేక ముస్లిమ్ పక్షాన్ని యేర్పరుచ ప్రయత్నిస్తున్నారు ఇందులకై వారు ముస్లిముల సమ్మతిని సమావేశపరుచుచుండలున్నారు ఈ ఉపఎన్నికలలో కాంగ్రెస్ వారు నిల్వబెట్టిన అభ్యర్థులు ముస్లిమ్‌లీగర్లను ఓడించారు. కనుక పశ్చిమ బెంగాలు ముస్లిముల ప్రతినిధులు ఎవరో నిర్ణయించుకొంటారు ఈ కారణంచేత పాకిస్థాను స్థాపనకు చురుకుగా తోడ్పడిన వారు సమావేశపరిచే ముస్లిము కన్వెన్షనును పశ్చిమ బెంగాలు ముస్లిముల సహకరించరు. పాకిస్థాను ప్రభుత్వం కార్యనిర్వాహకులద్రవ్యులూ వుండడంవల్ల యుద్ధంవచ్చే అవకాశం యేర్పడివున్నది ఇట్టి సమయంలో మతము నాధారం చేసికొని ముస్లిములను పంపుటితప్పరిచే ప్రయత్నము ముస్లిములకు ఆత్మహత్యా సదృశము"

ఈ ప్రకటనలో గార్డిన్ రీచ మునిసిపాలిటీ అధ్యక్షుడును, శాసనసభ్యుడును అయిన ఎస్. ఎమ్. అజీజ్‌లాగారును ఇతర ప్రముఖులును సంతకాలు చేశారు

తంతి తపాలా శాఖ పనివారి సమ్మె

స్వార్థచర్య అనిపించుకో గలదని కిద్వాయ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 4 తంతితపాలా తంతిశాఖమంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్‌గారు తంతిశాఖ ఉద్యోగులపట్ల కోర్కెలు సంబంధంపుతూ ప్రస్తుత సమయమున శాఖలలో జరుగుతున్న సమ్మె ప్రసంగాన్ని నిరసిస్తున్నారు వారి సందేశం ఇలా ఉన్నది. తపాలా, తంతిశాఖలలో సమ్మె ప్రసంగం జరుగుతున్న సమయాన నేను మంత్రి పదవిని విడిచి వెళ్ళుతున్నందుకు విచారపడుతున్నాను చాల కష్టపరిస్థితులలో పనిచేస్తున్నప్పటికీ, తపాలాతంతిశాఖ పనివారిలో అత్యధిక భాగము సమ్మెచేయడానికి అయిష్టంగా వున్నారని నాకు తెలుసు భారతదేశ అంతరంగిక పరిస్థితులు ఇతర దేశాలతో సంబంధాలు కూడా నిమ్నంగా వున్నవి ఈ విషమ పరిస్థితులలో సమ్మెచేస్తే తపాలా, తంతిశాఖ పనివారు స్వార్థపరత్వంతో దేశమువందలి ఇతరుల జీవితపరిస్థితుల కంటె మంచి పరిస్థితులను కల్పించుకోవాలనే ఉద్దేశ్యంతో సమ్మెచేస్తున్నారని ప్రజలు తలుస్తారు ఈ సమ్మెను ప్రజలు యెంతమాత్రమూ సహింపరు"

కిద్వాయ్ సేవా ప్రశంస

తపాలా తంతిశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణప్రసాద్‌గారు ఆ శాఖ పక్షమున సందేశానికి సమాధానం పంపుతూ కిద్వాయ్‌గారి సద్గుణగణాలను, ప్రశస్త సేవను ఉగ్గడించారు కిద్వాయ్‌గారు తపాలా, తంతిశాఖ అధిపతిగానున్న కాలంలోండ్లు అత్యంత చరిత్రాత్మకమైన సంవత్సరాలుగా వుండగల సన్నాహం.

పత్రికా శాసనం

ప్రధాని నెహ్రూతో దేశబంధు గుప్త సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 ఈవారి జరిగిన పార్లమెంటుసమావేశంలో ప్రభుత్వం, పత్రికలకు సంబంధించిన కొన్ని కాపవాలను చేయదలచింది ఆ భా పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు దేశబంధు గుప్తగారు పండిట్ నెహ్రూను ఈవేళ హాయంత్రం కలుసుకుని ఈకాపవాల విషయమై సంప్రతింపులు జరిపారు.

ఆ భా పత్రికా సంపాదకుల మహాసభ స్థాయిసంఘం ఢిల్లీలో ఆగస్టు 1 వతేదీ సమావేశమై రాజ్యాంగ సవరణ విషయాలు తాను అవలంబించిన విధానాన్ని పునస్సమీక్షిస్తుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే పత్రికాచట్టం గురించి కూడ కమిటీ చర్చించవచ్చు

రైల్వేశాఖ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 4: రైల్వే ప్రయాణీకులు ఏరకమైన సుందు సుందు సామానులు తమతో కూడ తీసుకు పోకూడదని హెచ్చరిక చేస్తూ భారత ప్రభుత్వ రైల్వేశాఖ ఈవేళ ఒకప్రకటన చేసింది రైలులో మందుగుండు సామాను తీసుకొనివెళ్లడం అన్నది రైల్వే నిబంధనలకు విరుద్ధం, అంతేగాక అందువల్ల తోటి ప్రయాణీకులకు ప్రాణాపాయంకూడ సంభవించవచ్చు అని రైల్వేశాఖ హెచ్చరిక చేసింది.

జపాన్ శాంతి సంధిపై ఆగ్నేయాసియా సభ

ఆహ్వానంరాలేదని ఢిల్లీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 జపాన్ శాంతి సంధిని గురించి చర్చించే నిమిత్తము 7 వ తేదీన రంగూన్‌లో సమావేశం కావలసినదని ఇండోనీషియా ప్రభుత్వం ఇండియా, బర్మా, పాకిస్థాన్‌లను ఆహ్వానించినట్లు ఇండోనీషియా విదేశాంగశాఖ కార్యదర్శి నిన్న ప్రకటించారు అయితే ఇంతవరకూ ఆ ఆహ్వానం తమకు అందలేదని భారత విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి నేడిక్కడి విల్లడించారు

ఢిల్లీలో ప్రచారమవుతున్న వార్తలను పట్టి ఇండియా, బర్మా, ఇండోనీషియాలను మాత్రమే ఈ సమావేశంలో పాల్గొనవచ్చునని తెలుస్తున్నది

జపాన్ సంధి ఒప్పందంపై ఇండోనీషియా ఈ కింది అంశాలను వాషింగ్టన్ దృష్టికి తీసుకువస్తుందని, ఇండోనీషియా విదేశాంగశాఖ కార్యదర్శి నిన్న తెలియజేశారు.

(1) కొత్త ముసాయిదాలో తొలగించబడ్డ సార్వభౌమత్వ స్వతంత్ర ప్రతిపత్తి నిబంధనను మళ్ళీ చేర్చాలి. (2) జపాన్‌నుంచి విడదీయబడే ప్రాంతాల్లో ప్రజాభిప్రాయాన్ని పెబిసైట్ ద్వారా తెలుసుకోవాలి. (3) ఇండోనీషియా జపాన్‌నుంచి న్యాయమైన పరిహారాలను కోరుతున్నది (4) కాన్‌ఫ్రాన్సిస్కోలో సమావేశం అయే దేశాలన్నిటికీ సంప్రదింపులకు అవకాశం ఉండాలి. (5) సైగా, పోలియట్ రసాయనాలు శాంతి ఒప్పంద ప్రయత్నాల్లో పాల్గొనకోరితే దానిని బలపరచాలి

కాన్‌ఫ్రాన్సిస్కో సభకు జపాన్ ప్రతినిధివర్గం

టోకియో, ఆగస్టు 4 కాన్‌ఫ్రాన్సిస్కోలో సెప్టెంబరు నెలలో జరిగే జపాన్ శాంతి సంధి సమావేశంలో పాల్గొనే అయిదుగురు జపాన్ ప్రతినిధుల పేర్లను జపాన్ ప్రభుత్వం ఈరోజున ఇక్కడి అమెరికన్ రాయబారి విలియమ్‌సీబార్డ్‌కు తెలియపరిచినది

వారిలో విదేశాంగమంత్రి హయాటోఇకేడా, ఇరోహోమీ ఇషా, ముసాయోమీ టోకుగావా, హిసాటోఇచి కూడా ఉన్నారు.

శాంతి సమావేశంలో పాల్గొనడానికి ప్రజాస్వామ్యపక్షం విరుద్ధంగా ఉన్నప్పటికీ, ఆ పార్టీ నాయకుడు టామనేచిహికూడా ప్రతినిధివర్గంలో చేర్చడం జరుగవచ్చు.

ఓటర్ల జాబితాలు

మదరాసు, ఆగస్టు 4 ఓటర్ల జాబితాలు రాష్ట్రశాసనసభ, పార్లమెంటు నియోజకవర్గముల వారీగా సెప్టెంబరు నెలాఖరుకు ప్రకటించగలరని తెలుస్తోంది

72 వేల ఓటర్లుగల ఏకసభ్య రాష్ట్ర శాసనసభ నియోజకవర్గం కాలాపాకు ఓటర్ల జాబితా ఖరీదు మూడు 12 లేక 18 రూపాయలవరకు వుండవచ్చును వాలుగు పేజీలు అచ్చువేయుటకు మూడు 12 అణాలు అవుతుంది బహుళ సభ్య నియోజకవర్గ జాబితా ఖరీదు రెట్టింపుఅవుతుంది. పార్లమెంటు నియోజకవర్గం ఓటర్ల జాబితా ఖరీదు అయిదురెట్లుఅవుతుంది (అయిదుశాసనసభ నియోజకవర్గాలు కలిసి ఒక పార్లమెంటు నియోజకవర్గం అవుతుంది) పార్లమెంటు నియోజకవర్గం బహుళ సభ్య నియోజకవర్గమైతే ఖరీదు అదామాహాను పెరుగుతుంది కొన్ని ద్విభాషాప్రాంతాల్లో 2ఓటర్ల జాబితాలను ఆ ప్రాంతంలోని రెండు భాషలలో ప్రకటించదలచారు అటువంటిచోట ఓటర్ల జాబితా ఖరీదు 50% అధికమవుతుంది

అంబాలాజిల్లా కాంగ్రెస్ ఎన్నికల నిలుపుదల

అంబాలా, ఆగస్టు 5: అంబాలా జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యకర్తల ఎన్నికలను వాయిదావేయాలని ఏ ఐ సి సి వారు తంతిమూలకంగా ఆదేశించారు ఈ ఎన్నికలు నేడు జరగాల్సి వుండెను ఏ ఐ సి సి కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు యీ తంతివార్త పంపుము అంబాలా కాంగ్రెసు ఎన్నికలలో చాలా అవకతవకలు జరిగినవని విచారణకై నియమింపబడిన ద్విసభ్యగారు తెలిపారట ద్విసభ్యగారు ఆగస్టు 3వ తేదీన అంబాలా వచ్చి ఎన్నికలలో కాంగ్రెసు వారులలో రెండు వర్గాలవారికి యేర్పడిన తగాదాను విచారించారు ఉభయ పక్షాలవారి వాదాలను ఆయన విన్నారు ఎన్నికలు యెప్పుడు జరగాలో తంతివార్త నిర్దేశించలేదు

లాసాకుదలైలామా ప్రయాణం

కాలింపాంగ్, ఆగస్టు 5: టిబెటు అధిపతి దలైలామా నేడు జాంగ్‌ట్సి నుండి లాసాకు బయలుదేరి వెళ్లారని ఇక్కడికి వార్త వచ్చింది.

చంద్రమౌళిగారి పర్యటన

మద్రాసు ప్రభుత్వ స్థానికశాఖా మాత్యులు కలూరి చంద్రమౌళిగారు ఆగస్టు 9 వ తేదీన కాకులో పయలుదేరి పులియమంగళంగ్రామ చావడి ప్రారంభోత్సవంచేసి రాత్రికి తిరిగి వస్తారు.

క్రీడారంగం

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, ఆగస్టు 6: ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు నందు నిన్న సాయంకాలం కెంగుటూరు బిల్డీ మిల్సు జట్టు సులబార్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం జట్టును 2-1 గోలులతో ఓడించి ఫైనల్సుకు వచ్చింది నేడు బుక్కింగ్ హౌస్ కర్నాటక్ మిల్సు జట్టునకు మినర్వాక్లబ్బు జట్టునకు అటజరుగుతుంది

ఎం యు సి హాకీ

మద్రాసు యునైటెడ్ క్లబ్బు హాకీ టూర్నమెంటు నందు ఆదివారం సాయంకాలం కోలాఎబర్ గ్రీన్స్‌జట్టు సదర్న్ మెంటు ట్రాన్సుపోర్టు జట్టును 1-0 గోలులతో ఓడించారు సీటీ పోలీసు రిక్రియేషన్ క్లబ్బు జట్టు, గ్రాస్‌హోపర్సు జట్టును 6-0 గోలులతో ఓడించారు సెంగల్పట్టు రిజర్వు పోలీసు జట్టు, ఎవర్ మెర్రీ స్పోర్టు క్లబ్బు జట్టును 2-0 గోలులతో ఓడించారు

ఇండియా క్రికెటుజట్టు నాయకుడు

న్యూఢిల్లీ, ఆగస్టు 5 వచ్చే శీతాకాలంలో ఇండియాలో పర్యటించుటకుగాను వస్తున్న ఎం. సి. సి. క్రికెటుజట్టుతో ఆడే, ఇండియా జట్టునకు విజయ హజారే నాయకుడుగా ఎన్నుకోబడినాడు. ఇతనికి 18 ఓట్లు, విజయ మర్చెంట్ మరియు 5 ఓట్లు వచ్చినవి హజారే పేరును ఉత్తరప్రదేశ్ క్రికెటుసంఘం ప్రతిపాదించగా బరోడా బలపరిచినది మర్చెంట్ పేరును బొంబాయి ప్రతిపాదించగా మద్రాసు బలపరిచినది ఇండియా క్రికెటు కంట్రోలుబోర్డు వార్షిక సమావేశంలో ఎన్నిక జరిగినది బోర్డు అధ్యక్షుడు పటౌడీగారు ఇప్పటివరకు అధ్యక్షుడుగాఉన్న ఎం. ఎస్. డీమెల్లోకు 7 ఓట్లు, కె. సి ముఖర్జీ (కలకత్తా)కు 13 ఓట్లువచ్చి ముఖర్జీ ఎన్నికైనాడు. ఉపాధ్యక్షులుగా కె. ఎస్. రంగారావు (మద్రాసు), విజయనగరం మహారాజకుమార్ (యు పి), పి హెచ్ కుటార్ (బీహార్), కల్నల్ సి కె నాయుడు (హోల్కార్), లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహజీ (సైన్యం), ఎన్నుకోబడినారు. ఎం. జె. భాపే గౌరవ కార్యదర్శిగా ఎన్నికైనాడు ఈ కార్యవర్గంవారు రంజీ ట్రాఫీ క్రికెటు టూర్నమెంటు లోగడ మాదిరిగానే జరుపనిర్ణయించారు.

నోటీసు

గుంటూరు కాపరస్తురాలు

మద్ది వెంకట లక్ష్మయ్యగారి భార్య రత్నమ్మ యిందుమూలముగా యెల్లరకు తెలియజేయునదేమనగా, నా దత్తకుమారుడైన మద్ది బాలకృష్ణమూర్తిమీద గుంటూరు సబ్‌కోర్టులో OS 88/51 నుక పార్టిషన్ వగైరా పరిహారముల నిమిత్తం దావా దాఖలు చేసియున్నాను. దావా దాఖలుచేసినా నన్ను కార్యాన్యాయముచే బాలకృష్ణమూర్తి నన్ను కొట్టియుండెను. ఆ సందర్భములో పోలీసువారికి, యితర అధికారులకు రిపోర్టులు వగైరాలు పంపెదని నా అన్నకుమారుడు అయిన వంకాయల వెంకయ్యగారి కుమార్తె రామస్వామి కొన్ని తెల్ల కాగితములమీద వ్రేలిముద్రలు వేయించి తీసుకొని వెళ్లియున్నాడు అట్టి తెల్ల కాగితములు దుర్వినియోగించి మోసవిధముగా నేను వ్రాసినట్లు ఏమయినా దస్తావేజులు గాని, యితరములు గాని సృష్టి చేసి యెడల నేడు రామస్వామికి గాని, తదితరులకు గాని ఎట్టి హక్కులు కలుగనివియును, నా హక్కులకు ఎట్టి భంగములుకలుగజాలనివియును తెలియజేయడమైనది.

మద్ది రత్నమ్మ నివాసి
గుంటూరు, 1-8-1951.

విజయవాడ మునిసిపాలిటి

మొత్తం బోనులో 1951 52 సాలుకు అర్డినరి రోడ్ల మెయింటెనెన్సు పనికి సీలువేసిన కవర్లలో టెండర్లు 20 8-51 నా 4 గం ల వరకు దిగువ సంతకందారుచే తీసుకొనబడును దిగువ తెలిపిన ప్రారంభ డిపాజిట్లు కాల్చిన వరలెను సదరు టెండర్లు అదేరోజున నా 4 30 గం లకు మునిసిపల్ ఆఫీసులో తెరవబడును గెలుపొందిన టెండరరు దిగువ తెలిపిన దరిమిలా డిపాజిట్లు గూడ కాల్చిన వరలెను డిపాజిటు మునిసిపల్ ట్రెజరీలో వగదులో కాల్చిన వరలెను కంట్రాక్టు డాక్యుమెంట్లు మునిసిపల్ యింజనీర్ ఆఫీసులో పనిరోజులందు ఉ 11 గం లు మొదలు నా 5 గం ల వరకు చూచుకొనవచ్చును గ్రూపు ఒక్కొక దానికి రు 2/-లు చెలించి టెండరు ఫారములు వగైరా మునిసిపల్ యింజనీరు నుండి పొందవచ్చును

	ఎస్టిమేటు మొత్తం	ప్రారంభ డిపాజిట్లు	దరిమిలా డిపాజిట్లు
(A) తూర్పు వార్డు	రు	రు	రు
గ్రూపు I	28,870	700	700
,, II	12 760	800	800
,, III	12 460	800	800
,, IV	29 870	750	750
(B) పడమర వార్డు			
గ్రూపు I	18 200	450	450
,, II	9 650	250	250
,, III	20 700	500	500
,, IV	5,700	150	150

మునిసిపల్ ఆఫీసు,
విజయవాడ, 1-8 51

(సం) ఎం పి రమణారావు,
కమీషనరు.

భోజన సమయపు బాధనా?

ఈరీతి తొలగించుకొనుడు...

"బిస్‌మాగు" ఎట్లు వాడుటకు సమయము తెచ్చును

అనేక తరగ సంబంధమైన పేరన్న మజ్జారమైన అసవరపు అసిడిటీకు దుష్పరిణామమును బిస్‌మాగు" మెందు తొలగించును. తక్షణమే సమర్థత పనిచేసి సమస్త కడుగకలిపినవరదువాక "బిస్‌మాగు" సంబంధి ఇతర చికిత్సలు పనిచేయు పొరలించును ఒకరి పనిచు కలుగక జీవనమును మరియొకరి పుచ్చిన పుచరపోలంతు శాపమును మరియు గుణమును పొంద కీయును

మీకు మితంగిక ఆహారము కలుపవలెను మొంగి శీర్షమునాక మిమ్మలను ప్రతి రోజున కంకరము పొందియున్నదా? తక్షణమే గమనము పొందవలయున్న అదే మీరును సమీపముగానున్న కెమిస్టు దగ్గర వ్యాపారుని వద్దనుండి ఒక పీసా "బిస్‌మాగు" కొన్నిం కడుపునందలి అనవసరపు ఆసిడుయొక్క దుష్పరిణామమును బిస్‌మాగు" మెందు తొలగించును. తక్షణమే ఉపశమనము కలుగజేసి ఈ "బిస్‌మాగు" యొక్క కొన్నిరోజుల తప్పక ప్రతి రోజున కంకరము తీసుకొనుడు.



హాడిగాను దూరము
గాను అమ్మబడును
ఇండియాలో తయారుచేయువారు
బ్రాన్ మేనర్స్ అండ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి 1
బ్రాంచీలు: కలకత్తా మద్రాసు ఢిల్లీ